www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 288 | ఆదివారం, 15 మార్చి, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 288 | SUNDAY, MARCH 15, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## ప్రజా భవన్‌కు చంద్రబాబు



2 లో..

- స్వాగతం పలికిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

# ఎల్పీజీ సిలిండర్ల కొరత లేదు!

• 2 ఎల్పీజీ నౌకలు హొర్ముజ్ దాటాయి • కేంద్ర ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ: ప్రస్తుతం ఎల్పీజీపై ఆందోళన నెలకొని ఉందని కేంద్రం శనివారం తెలిపింది. అయితే ఏ ఎల్పీజీ పంపిణీ కేంద్రం వద్ద నిల్వలు నిండుకోలేదని కేంద్రం స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో యుద్ధం పెరుగుతున్న దృష్ట్యా భయంతో ఎల్పీజీ బుకింగ్‌లు వేగంగా పెరిగాయని ప్రభుత్వం పేర్కొన్నది. ప్రస్తుతం ఇరాన్ జలసంధిని మూసివేయడంతో ఇంధన నౌకల రవాణా నిలిచిపోయింది. అయితే కేంద్రం మాత్రం ముడి చమురు సరఫరా సమృద్ధిగా ఉందని, డీజిల్, పెట్రోల్ నిల్వలకు కొరత లేదని స్పష్టం చేసింది. ఎల్పీజీ కోసం భయాందోళనతో ప్రజలు అధికంగా బుక్ చేసుకుంటున్నారని, అవసరమైనపుడే రీఫిల్ కోసం బుక్ చేసుకోవాలని పెట్రోలియం మంత్రిత్వశాఖ ఉన్నతాధికారి ఒకరు ప్రజలకు సూచించారు. ఇలా భయాందోళనతో దాదాపు 88 లక్షల మంది సిలిండర్ కోసం బుకింగ్ చేశారని చెప్పారు. వాణిజ్య సిలిండర్లను సరఫరా చేయడంపై సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు. వాణిజ్య సిలిండర్ల కోసం బుకింగ్‌లు ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లో ప్రారంభమయ్యాయని ఆ అధికారి తెలిపారు. సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్‌ని అడ్డుకోవడానికి నిరంతరాయంగా దాడులు నిర్వహించడం జరుగుతున్నదని చెప్పారు.

### హొర్ముజ్ దాటిన 2 నౌకలు

గల్ఫ్ దేశాల నుంచి ఎల్పీజీతో రవాణా అవుతున్న రెండు భారతీయ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హొర్ముజ్ జలసంధిని దాటాయని షిప్పింగ్ మంత్రిత్వశాఖ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. శివాలిక్, నందా దేవి అనే రెండు ఎల్పీజీ నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కండ్లా రేవులకు పయనిస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా చెప్పారు. 92,700 టన్నుల ఎల్పీజీని తీసుకువస్తున్న ఈ రెండు నౌకలు ఈ నెల 19/17 తేదీల్లో భారతీయ రేవులను చేరుకోవచ్చని ఆయన తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి హొర్ముజ్ జలసంధికి పశ్చిమ వైపున నిలిచిపోయిన 24 నౌకల్లో ఈ రెండు నౌకలు ఉన్నాయని ఆ అధికారి చెప్పారు.




## ఆందోళన వద్దు

- ఎల్పీజీ సిలిండర్ల స్టాక్ ఉంది..
- గృహ వినియోగదారులకు మంత్రి ఉత్తమ్ భరోసా
- అదనపు వాణిజ్య సిలిండర్ల కోసం కేంద్రానికి లేఖ

2

## లూజ్ పెట్రోల్ అమ్మకాలపై నిషేధం

2





## పైలట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో కాల్పుల కలకలం

- గాల్లోకి కాల్పులు జరిపిన డ్రగ్స్ పార్టీలోని వ్యక్తి
- ఎనిమిది మందికి డ్రగ్స్ పరీక్షలు జరిపిన పోలీసులు
- ఆ సమయంలో ఫాంహౌస్‌లో ఏపీకి చెందిన ఓ ఎంపీ
- మొత్తం మూడు రాష్ట్రాల రాజకీయ నాయకులున్నట్లు ప్రచారం
- రోహిత్ రెడ్డి అరెస్టు.. 2 గ్రాముల కొకైన్, రివాల్వర్ స్వాధీనం

2 లో..



2 లో..

## వైరముత్తుకు జ్ఞానపీఠ్ అవార్డు

- తమిళ రచయితకు ప్రతిష్ఠాత్మక పురస్కారం
- అభినందించిన ముఖ్యమంత్రి స్టాలిన్



2 లో..

## పిల్లల గొంతు నులిమి ఉరేసుకున్న తల్లి!

- తల్లి, కుమారుడు మృతి
- కుమార్తె పరిస్థితి విషమం • ఆస్పత్రికి తరలింపు • కుటుంబ కలహాలే కారణం?



## సుందరీకరణ పేరిట పేదల పొట్ట కొట్టొద్దు!

- హిమాయత్ సాగర్ బాధితులకు అండగా బీఆర్ఎస్ • రేవంత్ సర్కార్ నిర్ణయంపై స్థానికుల ఆగ్రహం
- 15 వేల కుటుంబాల పరిస్థితి ఏంటి?:
- నేతల ప్రశ్న

2 లో..



## మూసీ విషజలాలతో బాధపడుతున్న 40లక్షల మంది గోస చూడండి

- మా నల్లగొండ ప్రజల ఆరోగ్యం గురించి మానవత్వంతో ఆలోచించండి • మూసీ పునరుజ్జీవనం చేయాలనే ముఖ్యమంత్రి నిర్ణయంతో భవిష్యత్ తరాలకు మేలు
- అభివృద్ధి, ప్రజా సంక్షేమమే మా ప్రధాన ఎజెండా.. • రానున్న రోజుల్లో ఎల్‌బి నగర్, హయత్ నగర్ ప్రాంతం మరో కోకాపేటా కానుంది • మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు

హయత్ నగర్, (వార్త వేదిక సూర్య)-మార్చి 14:

హయత్ నగర్ సాయిబాబా టెంపుల్ (తొర్రూర్ x రోడ్) నుండి ZEE స్కూల్ వరకు సుమారు 10కోట్ల అంచనా వ్యయంతో 2లేన్ నుండి 4లేన్ రహదారిగా అభివృద్ధి చేస్తున్న పనులకు శనివారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ మాజీ ఛైర్మన్ మిగతా 2లో..

## 'డిజిటల్ ఎకానమీ'గా మారేందుకు సహకరిస్తాం




- కీలక రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామిగా 'తెలంగాణ' • ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు సాధ్యసాధ్యాలపై అధ్యయనం
- టాంజానియా ఉన్నత స్థాయి బృందం భేటీలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్, మార్చి 14 (వార్త వేదిక సూర్య):

డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మహిళా సాధికారత, ఎమర్జింగ్ టెక్నాలజీస్, డిజిటల్ గవర్నెన్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలప్ మెంట్ తదితర కీలక రంగాల్లో టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్‌ను సిద్ధం చేస్తామన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాంజానియా మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ ముద్రిక్ రమదాని సోరాగా నేతృత్వంలోని అత్యున్నత స్థాయి బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యింది. 'తెలంగాణ – టాంజానియా మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ సామాజిక, ఆర్థిక సమ్మిళిత వృద్ధికి బలమైన పునాదిగా మారిందన్నారు. ఆ దిశగా తెలంగాణ వేసిన అడుగులు ప్రపంచ పటంలో మన రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ ను క్రియేట్ చేశాయన్నారు. ఇదే మిగతా 2లో..



2 లో..


## బిజెపి రాష్ట్ర కార్యాలయం ఎదుట రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



## అయిల్ ఫామ్‌ను పరిశీలించిన మంత్రులు తుమ్మల, పొన్నం

సిద్దిపేట, మార్చి 14 (వార్త వేదిక సూర్య):

ఈనెల 22 వ తేదీన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనునారు. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మంత్రి పొన్నం ప్రభాకర్ నర్మెట్టలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ లో ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ఈ మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రామీణ స్థాయి నుండి జరుగుతుంది. అక్కడ అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ ఫామ్ కి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు.. ప్రతి జిల్లాలకు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని భావిస్తున్నారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మిగతా 2లో..



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా గద్వాలలో శనివారం జరిగిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి – ఐశ్వర్యల వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

సంపుటి: 1 సంచిక: 288 వార్త వేదిక సూర్య || ఆదివారం, 15 మార్చి, 2026 ||

# ఆందోళన వద్దు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)- మార్చి 14:

గృహ ఎల్పీజీ సిలిండర్లకు సంబంధించి రాష్ట్రంలో సరిపడా స్టాక్ ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. సిలిండర్ల పంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సచివాలయంలో ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల సంఘం ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో 1.3 కోట్ల మంది ఎల్పీజీ గృహ వినియోగదారులుండగా, 11 లక్షలు ఉజ్వల పథకంలో, 28 లక్షలు దీపం పథకం కింద కనెక్షన్లు ఉన్నాయన్నారు. ప్రతినెల 60 లక్షల దాకా గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్నామన్నారు. యుద్ధం కారణంగా రోజుకు 2.5 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని, 2 రోజులుగా ఈ సంఖ్య మరింత పెరిగిందన్నారు. రాష్ట్రంలో 7.5 లక్షల దాకా వాణిజ్య సిలిండర్ వినియోగదారులున్నారని, రోజుకు 23వేల వాణిజ్య సిలిండర్లు సరఫరా కావాల్సి ఉండగా, కొరత కారణంగా 6200 మాత్రమే సరఫరా చేస్తున్నామని మంత్రి చెప్పారు. అదనంగా వాణిజ్య సిలిండర్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు.

## లూజ్ పెట్రోల్ అమ్మకాలపై నిషేధం

న్యూఢిల్లీ: ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ముందు జాగ్రత్తగా పెట్రోల్, డీజిల్‌ను సీసాలు, డబ్బాలు వంటి విడి పాత్రలలో నిల్వ చేసుకోవడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీ చేసింది. అదే సమయంలో, దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.ఇటీవల తమిళనాడులోని ఒక రిటైల్ అవుట్‌లెట్‌లో వినియోగదారుడికి లూజ్ కంటైనర్‌లో పెట్రోల్ పోసిన విషయం తమ దృష్టికి వచ్చిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భద్రతా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, అందుకే ఆ పెట్రోల్ బంక్ లైసెన్సును తక్షణమే సస్పెండ్ చేసి, సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని పేర్కొంది.ఈ నేపథ్యంలో, దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్లు, డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. ఇంధనాన్ని సరఫరా చేసేటప్పుడు భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. పెట్రోల్ వంటి మండే స్వభావం ఉన్న ఇంధనాన్ని అసురక్షిత పద్ధతుల్లో నిల్వ చేయడం వల్ల తీవ్రమైన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం సూచించింది.

# 'డిజిటల్ ఎకానమీ'గా మారేందుకు సహకరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

స్ఫూర్తితో డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారం, మెంటార్ షిప్, నైపుణ్య మార్పిడి అందిస్తామన్నారు. అక్కడ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అందుకు గల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. 'మీ సేవ' ద్వారా డోర్ స్టెప్ సిటిజన్ సర్వీసెస్ డెలివరీ, 'వీ హబ్' మార్గ నిర్దేశంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహం, స్టార్టప్ ఎకో సిస్టం బలోపేతం తదితర అంశాల్లో ఒక 'నాలెడ్జ్ పార్ట్నర్'గా వ్యవహరిస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై మార్గనిర్దేశం చేస్తామన్నారు. బ్లూ ఎకానమీ, టూరిజంలో టాంజానియా అవలంభిస్తోన్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేసి... తెలంగాణలోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 'డిజిటల్ ఎకానమీగా మారాలన్న మా లక్ష్య సాధనలో తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఆవశ్యకం. ఐటీ, హెల్త్ కేర్, మెడికల్ టూరిజం, డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, లైఫ్ సైన్సెస్ తదితర రంగాల్లో సాధించిన ప్రగతి, చేపట్టిన సంస్కరణలు మాకు స్ఫూర్తిదాయకం. అందుకే... తెలంగాణతో కలిసి పని చేసేందుకు త్వరలోనే ఎంవోయూ కుదుర్చుకుంటాం' అని టాంజానియా మంత్రి ముద్రిక్ రమదాని సోరాగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో టాంజానియా కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ మంత్రిత్వ శాఖ ముఖ్య కార్యదర్శి ఫాత్మా మబ్రూక్ ఖమిస్, జాంజిబార్ ఐసీటీ అథారిటీ సీఈవో శుకూరు అవాద్ సులేమాన్, ప్రెసిడెంట్స్ డెలివరీ బ్యూరో – హెడ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్ మెంట్స్ జాన్ మహుండి తదితరులు పాల్గొన్నారు.'డిజిటల్ ఎకానమీ'గా మారేందుకు సహకరిస్తాం

# మూసీ విషజలాలతో బాధపడుతున్న 40లక్షల మంది బాధితుల గోస చూడండి

(మొదటి పేజీ తరువాయి)

మర్రి నిరంజన్ రెడ్డి,ఆర్ అండ్ బి ఈఎన్సి మోహన్ నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, నేలపాటి రామారావు, మెగావత్ గణేష్ నాయక్, నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, గజ్జి భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు,పలువురు నాయకులు,ప్రజా ప్రతినిధులు,ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా,ప్రజా అవసరాల మేరకు పలు రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టాం.. ఇవాళ హయత్ నగర్ సాయిబాబా ఆలయం నుండి ZEE స్కూల్ వరకు 4లేన్ రోడ్ గా అభివృద్ధి పనులకు 10 కోట్లతో శంకుస్థాపన చేసుకున్నాం..సోమవారం నుండి పనులు మొదలవుతాయి. ఈ ప్రాంతంలో విద్యా,ఇతర పనుల నిమిత్తం ఎక్కువ గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి స్థిరపడ్డ వారు ఎక్కువ ఉంటారు. గతంలో హైదరాబాద్ ఎల్బీనగర్ నుండి మల్కాపూర్ రోడ్డు కోసం కృషి చేశాను..కేంద్రమంత్రి గడ్కరీ స్వయంగా కోమటి రెడ్డి కృషి వల్లే అని ఆ అంశాన్ని ప్రస్తావించారు. ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ రేడియో స్టేషన్ వరకు డబుల్ డెక్కర్ నిర్మాణం రాబోతుంది.. నాగపూర్ 8కిలోమీటర్లు తర్వాత అతిపెద్దది మన ప్రాంతంలో 6కి.మీ నిర్మిస్తున్నాం.

# మరో 30 రోజుల వీసా పొడిగింపు

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం విదేశీయులకు ఊరటనిచ్చేలా కీలక నిర్ణయాలు తీసుకుంది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా విమాన రాకపోకలకు అంతరాయం కలగడంతో భారత్‌లో చిక్కుకుపోయిన విదేశీయుల కోసం వీసా గడువు పెంపు, జరిమానాల మినహాయింపును ప్రకటించింది.దుబాయ్‌లోని భారత కాన్సులేట్ వెల్లడించిన వివరాల ప్రకారం, గడువు ముగిసిన లేదా త్వరలో ముగియనున్న వీసాలు, ఈ-వీసాలను ఉచితంగా ఒక నెల పాటు పొడిగించనున్నారు. ఫిబ్రవరి 28 తర్వాత యుద్ధం కారణంగా అనివార్యంగా భారత్‌లో ఉండిపోయిన విదేశీయులకు ఓవర్‌స్టే పెనాల్టీని కూడా పూర్తిగా మినహాయించారు. ప్రయాణ మార్గాలు పునరుద్ధరించిన తర్వాత వారు తిరిగి వెళ్ళడానికి అవసరమైన ఎగ్జిట్ పర్మిట్లను కూడా ఉచితంగానే జారీ చేయనున్నారు. ఒకవేళ ఎవరైనా సాంకేతిక కారణాల వల్ల వీసా పొడిగింపునకు దరఖాస్తు చేయలేకపోయినా, దానిని నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబోమని అధికారులు స్పష్టం చేశారు. అలాగే, విమానాల దారి మళ్లింపు వల్ల భారత్‌లో దిగే విదేశీయులకు తాత్కాలిక ల్యాండింగ్ పర్మిట్లను కూడా ఉచితంగా మంజూరు చేయనున్నారుమరోవైపు, ఖతార్ ఎయిర్‌వేస్ ద్వారా సుమారు 500 మంది భారతీయులు సురక్షితంగా దోహా నుంచి కొచ్చి, ఇతర ప్రాంతాలకు చేరుకున్నారు. ఖతార్ గగనతలం పాక్షికంగానే తెరిచి ఉండటంతో విమాన సర్వీసులు పరిమితంగా నడుస్తున్నాయి.

## బిజెపి రాష్ట్ర కార్యాలయం ఎదుట

# రాహుల్ దిష్టిబొమ్మ దహనం

హైదరాబాద్, మార్చి 14 (వార్త వేదిక సూర్య):

పార్లమెంటు ఆవరణలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అవమానించిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీల తీరును ఖండిస్తూ, బిజెపి తెలం గాణ రాష్ట్ర కార్యాలయం ఎదుట పార్టీ రా ష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా మీడియాతో రాంచందర్ రావు మాట్లాడుతూ పార్లమెంట్ భవనం ప్రవేశద్వారం వద్ద ఎటువంటి సమావేశాలు నిర్వహించకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ.. వాటిని పూర్తిగా పట్టిం చుకోకుండా కాంగ్రెస్ నాయకులు పార్ల మెంట్ భవనం మెట్లపై కూర్చొని టీ తాగు తూ, పిక్నిక్ స్పాట్ లా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. పార్ల మెంట్ అనేది ప్రజాస్వామ్యంలో దేవాల యం లాంటిదని, అక్కడ ప్రజాసమస్యలపై చర్చలు జరగాలని, ప్రభుత్వ దృష్టికి ప్రజల సమస్యలను తీసుకువెళ్లే అత్యంత గౌరవనీ యమైన వేదికగా దాన్ని చూడాలని పేర్కొ న్నారు. అలాంటి స్థలాన్ని పిక్నిక్ స్పాట్‌లా మార్చి, జోకులు వేసుకుంటూ, కాలుమీద కాలు వేసుకుని వ్యవహరించడం ప్రజాస్వా మ్య వ్యవస్థను అవమానించడమేనని మర్శిం చారు.సభలో చర్చించే దమ్ము లేదు.. బయట నిబంధనలు పాటించే ఓపిక లేదు. రాహుల్ గాంధీకి పార్లమెంట్ అంటే పిక్నిక్ స్పాట్‌గా మారింది. ఇది ప్రజాస్వా మ్య దేవాలయాన్ని అవమానించడమే" అని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో ఎల్పీజీ కొరత ఉందంటూ కాంగ్రెస్ ఒకవైపు అబద్ధాలు ప్రచారం చేస్తోందని, అదే సమయంలో కేంద్ర మంత్రి... పెట్రో ల్, డీజిల్, గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నా యని లెక్కలతో వివరణ ఇచ్చిన తర్వాత కూడా సమాధానం వినకుండా బయటకు వచ్చి, సస్పెండ్ అయిన ఎంపీలతో కలిసి పార్లమెంటు ఆవరణలో టీ తాగుతూ, బిస్కెట్లు తింటూ పార్లమెంటరీ ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడం రాజ్యాంగ వ్యవస్థలను అవమానించడమేనని అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీకి ఎంత బాధ్యత ఉంటుందో, ప్రతిపక్ష పార్టీలకూ అంతే బాధ్యత ఉండాలని, కానీ కాంగ్రెస్ ఆ బాధ్యతను విస్మరిస్తోందని విమర్శించారు.గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు బాధ్యతాయుత నాయకత్వంతో ప్రధాన ప్రతిపక్ష నాయకుడైన అటల్ బిహారీ వాజ్ పేయి గారిని యునైటెడ్ నేషన్స్ సమావేశాలకు పంపిన సందర్భాన్ని గుర్తుచేస్తూ, దేశ ప్రయోజనాల విషయం లో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించారని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ఆ విలువలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. స్పీకర్ విధించిన నిబంధనలను పట్టించుకో కుండా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయ కులు పార్లమెంట్ మెట్లపై కూర్చొని టీ తాగడం ప్రజాస్వామ్య వ్యవస్థపై నిర్లక్ష్యా నికి నిదర్శనమన్నారు.

# పెళ్లికి నిరాకరించిందని యువతికి హెచ్ఐవి ఇంజెక్షన్

పిఠాపురం, మార్చి 14 (వార్త వేదిక సూర్య):

ప్రేమ ఉన్మాదంగా మారితే ఎంతటి దారుణానికైనా ఒడిగడతారని చెప్పడానికి మేడ్చల్ జిల్లాలో వెలుగు చూసిన ఘటనే నిదర్శనం. సినిమా కథలను తలపించేలా అంతకంటే క్రూరంగా ఒక యువకుడు తన మరదలిపై పగ తీర్చుకున్నాడు. పెళ్లికి నిరాకరించిందన్న కోపంతో ఆమె జీవితాన్ని అంధకారం చేయాలనే దురుద్దేశంతో తనకు ఉన్న ఎయిడ్స్ వ్యాధిని అమెకు కూడా అంటించాడు. బలవంతంగా HIV సోకిన రక్తాన్ని ఇంజెక్షన్ ద్వారా ఎక్కించి ఈ అమానుష ఘటన ఇప్పుడు సంచలనంగా మారింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, మేడ్చల్ జిల్లా అన్నోజి గూడకు చెందిన మనోహర్ అనే యువకుడు తన మరదలిని కొంతకాలంగా ప్రేమిస్తున్నాడు. ఆమెను వివాహం చేసుకోవాలని భావించినప్పటికీ యువతి కుటుంబ సభ్యులు మాత్రం ఆమెకు వేరే వ్యక్తితో నిశ్చితార్థం జరిపించారు. తన మేన మరదలు తనకు కాకుండా మరో వ్యక్తికి భార్య కాబోతుందన్న నిజాన్ని మనోహర్ జీర్ణించుకోలేకపోయాడు. ఈ అసూయ, కోపం క్రమంగా ఆమెపై పగగా మారింది. ఆమె జీవితాన్ని నాశనం చేయడమే లక్ష్యంగా భయంకరమైన కుట్రకు తెరలేపాడు. ఈ క్రూరమైన పగ తీర్చుకోవడానికి మనోహర్ ఇటీవల విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి అనే తెలుగు సినిమాను ప్రేరణగా తీసుకున్నాడు. ఆ సినిమాలో చూపిన విధంగానే తనకు ఉన్న HIV వ్యాధిని ఆ యువతికి అంటించాలని నిర్ణయించుకున్నాడు. యువతి ఇంట్లో పెళ్లి పనులు జరుగుతున్న తరుణంలో ఆమె ఇంటికి వెళ్లి సైలెంట్‌గా HIV ఉన్న రక్తాన్ని ఇంజెక్షన్ రూపంలో ఆమె శరీరంలోకి ఎక్కించాడు.

### బయటపడ్డ భయంకర నిజం

ఈ ఘటన జరిగిన కొద్ది రోజుల తర్వాత సదరు యువతి తీవ్రమైన జ్వరంతో అస్వస్థతకు గురైంది. సాధారణ జ్వరమే అని భావించిన తల్లిదండ్రులు ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించారు. అయితే వచ్చిన రిపోర్టులను చూసిన వైద్యులు ఒక్కసారిగా నిర్ఘాంతపోయారు. పెళ్లి సిద్ధమవుతున్న ఆ యువతికి HIV పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. ఆరోగ్యంగా ఉన్న తమ కుమార్తెకు ఈ వ్యాధి ఎలా సోకిందని ఆరా తీయగా మనోహర్ చేసిన దుశ్చర్య వెలుగులోకి వచ్చింది. మనోహర్ ఉద్దేశపూర్వకంగానే తన రక్తాన్ని ఆణెకు ఎక్కించాడని తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఇప్పుడు కన్నీరుమున్నీరు అవుతున్నారు. బాధిత యువతి, ఆమె కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మేడ్చల్ జిల్లా పోచారం పోలీసులు తక్షణమే స్పందించారు. నిందితుడు మనోహర్ను అదుపులోకి తీసుకుని విచారించగా, పగతోనే ఈ పని చేసినట్టు తేలింది. పోలీసులు అతనిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఒక యువతి భవిష్యత్, ఆమె వైవాహిక జీవితాన్ని అత్యంత క్రూరంగా దెబ్బతీసిన నిందితుడికి కఠినమైన శిక్ష పడాలని స్థానికులు మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పోలీసులు ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# మూసీ సుందరీకరణ పేరిట పేదల పొట్ట కొట్టొద్దు!

మైలార్‌దేవ్‌పల్లి, (వార్త వేదిక సూర్య)-మార్చి 14:

మూసీ పునరుద్ధరణ, సుందరీకరణ ప్రాజెక్టు పేరుతో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని హిమాయత్ సాగర్ ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి నివసిస్తున్న తమను నిలువ నీడ లేకుండా చేయడం అన్యాయమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శనివారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని బాధితులకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. దిక్కులేని వారిని చేయకండి.. శ్రీ సాయి నగర్ ప్రాంతంలో బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. మేము నమ్మకంతోనే రేవంత్ రెడ్డి కి ఓటు వేశాం. కానీ ఇప్పుడు మూసీ ప్రాజెక్టు పేరుతో వేలాది కుటుంబాలను రోడ్డున పడేయడం ఏమాత్రం సమంజసం కాదు. మాకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్లు కూల్చేస్తే మేము ఎక్కడికి వెళ్లాలి? అని ప్రశ్నించారు. మాకు బీఆర్ఎస్ పార్టీయే అండగా నిలవాలని వారు కోరారు. ప్రభుత్వ తీరుపై కేటీఆర్ మండిపాటు ఈ అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సుమారు 15 వేల కుటుంబాల జీవితాలు ఈ ప్రాజెక్టు వల్ల ప్రభావితమవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి కృష్ణా నది వరకు దాదాపు 200 కిలోమీటర్ల పొడవున్న మూసీ నదిని గతంలో వరదలు వచ్చినప్పుడు ఏ విధంగా నిర్వహించామో ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ వంటి జలాశయాల ద్వారా వరదలను నియంత్రించే వ్యవస్థలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. అభివృద్ధి పేరుతో ప్రజల ఇళ్లను కూల్చివేయడం సరైన విధానం కాదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.




## పైలట్ రోహిత్ రెడ్డి ఫాంహౌస్‌లో

# కాల్పుల కలకలం

హైదరాబాద్/మొయినాబాద్, మార్చి 14 (వార్త వేదిక సూర్య):



తాండూరు మాజీ ఎమ్మెల్యే (బీఆర్ఎస్) పైలెట్ రోహి త్ రెడ్డికి చెందిన మొయినా బాద్ ఫాంహౌస్ మరోసారి వార్తల్లో నిలిచింది. శనివా రం రాత్రి ఇక్కడ కాల్పులు కలకలం సృష్టించాయి. అక్కడ డ్రగ్స్ పార్టీ జరుగుతోందన్న సమాచారం రావడంతో ఈగల్ బృందాలు మెరుపు దాడులు చేశాయి. ఆ సమయంలో డ్రగ్స్ పార్టీ చేసుకుంటున్న వ్యక్తుల్లో ఒకరు తొలుత గాలిలోకి ఒక రౌండు; తర్వాత ఈగల్ బృందంపై మూడు రౌండ్లు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఈగల్ టీమ్‌ను అడ్డుకుని హంగామా చేయడానికి ప్రయత్నించినట్లు తెలిసింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్‌వోటీ) రంగంలోకి దిగింది. పోలీసుల సోదాల్లో 2 గ్రాముల కోకైన్, ఇతర మత్తు పదార్థాలతోపాటు రివాల్వర్ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అక్కడ ఎనిమిది మంది డ్రగ్స్ పార్టీ చేసుకుంటున్నట్లు తెలిసింది. వీరందరినీ అదుపులోకి తీసుకుని పరీక్షలు చేస్తున్న పోలీసులు వచ్చిన రిపోర్టుల ఆధా రంగా అరెస్టులు చేస్తున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగానే పైలెట్ రోహిత్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఫాంహౌస్‌లో ఆ సమయంలో ఏపీ ఏలూరు ఎంపీ పుట్ట మహేశ్ యాదవ్, మొరగనేని రమేశ్, వి.శ్రావణ్ కుమార్, నల్లపనేని విజ య్ కృష్ణ, రితీశ్ రెడ్డి, నీవిత్ శర్మ ఉన్నట్లు ప్రచారం జరుగు తోంది. వీరు మూడు రాష్ట్రాలకు చెందిన రాజకీయ నాయకులు అన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## పిల్లల గొంతు నులిమి

# ఉరేసుకున్న తల్లి!

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 14:

ఓ మహిళ తన ఇద్దరు పిల్లల గొంతు నులిమి తాను ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పెద్దమ్మనగర్‌కు చెందిన సత్యవాణి, మురళి వేణు దంపతులకు కుమారుడు(5), కుమార్తె(2) ఉన్నారు. అయితే మురళి వేణు తన తండ్రిని డయాలసిస్ చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లగా.. ఆ సమయంలో సత్యవాణి తన ఇద్దరు పిల్లల గొంతు నులిమి తాను ఉరేసుకుంది. ఈ ఘటనలో సత్యవతి, ఆమె కుమారుడు మృతి చెందగా.. కుమార్తె పరిస్థితి విషమంగా ఉంది. ఆమెను కుటుంబసభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. కుటుంబ కలహాలతో ఈ ఘటన జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# వైరముత్తుకు జ్ఞానపీఠ్

న్యూఢిల్లీ: భారత దేశంలో సాహిత్య రంగంలో ఇచ్చే అత్యున్నత పురస్కారం జ్ఞానపీఠ్ అవార్డును తమిళనాడుకు చెందిన ప్రముఖ కవి, గీత, నవలా రచయిత వైరముత్తుకు ప్రకటించారు. 2025 సంవత్సరానికి సాహిత్య సేవకు ఇచ్చే ఈ అవార్డును ఎంపిక కమిటీ శనివారం ప్రకటించింది. గత 20 ఏండ్ల కాలంలో ఈ అవార్డు అందుకుంటున్న తమిళులలో వైరముత్తు మూడోవారు. సినీ పాటలు, కవిత్వం, నవలా రచనలలో వైరముత్తు చేసిన సాహిత్య సేవలకు గుర్తింపుగా ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్టు కేంద్రం తెలిపింది. ఈ సందర్భంగా వైరముత్తును అభినందిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'ఈ రోజు ఉదయమే ఆ కవితో నేను సమావేశమయ్యా. దాని తర్వాతే ఈ శుభవార్త తెలిసింది. తమిళనాడులో అఖిలన్, జయకాంత్ తర్వాత ఈ అత్యున్నత పురస్కారం ఆయనకు దక్కడం మాకెంతో సంతోషదాయకం.' అని ఆయన పేర్కొన్నారు. ఈ సం దర్భంగా నటుడు, నేత కమల్‌హాసన్ కూడా వైరముత్తును అభినందించారు. కాగా, ఉత్తమ సినీ గేయ రచయితగా ఏడుసార్లు జాతీయ చలనచిత్ర అవార్డును అందుకున్న ఏకైక భారతీయుడిగా ఇప్పటికే వైరముత్తు ప్రసిద్ధి పొందారు. 2023లో ఆయన రాసిన 'కల్లికట్టు ఇతికాసం' నవలకు సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. సాహిత్యానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఇప్పటికే కేంద్రం ఆయనను పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులతో సత్కరించింది.

# ప్రజా భవన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు

హైదరాబాద్, మార్చి 14 (వార్త వేదిక సూర్య):

హైదరాబాద్లోని ప్రజాభవన్ను విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి సాదర స్వాగతం పలికారు. అయన నా కుమారుడు సూర్య విక్రమాదిత్య, కోడలు సాక్షిలను చంద్రబాబు ఆశీర్వదించి, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషకరమని అన్నారు. ప్రత్యేకంగా సమయం కేటాయించి మా కుటుంబ సభ్యులను కలిసిన చంద్ర బాబు నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

# అయిల్ ఫామ్‌ను పరిశీలించిన మంత్రులు తుమ్మల, పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి తుమ్మల నాగేశ్వరరావు పనులు పూర్తి చేయించారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు. ఇక్కడి రైతులు ఆయిల్ ఫామ్ పై ఆసక్తి చూపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు దృష్ట రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలనీ ఈ ప్రాంత రైతులను కోరుతున్న . ఈ ఆయిల్ ఫ్యాక్టరీ కి రూపం తెచ్చిన మంత్రికి ధన్యవాదాలని అన్నారు.








# పెద్ద షాపూర్ పీహెచ్‌సీలో ఉచిత ఆరోగ్య మేళా ప్రారంభం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 14 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి)లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య మేళాను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయిలో ఉచిత ఆరోగ్య మేళాలను నిర్వహిస్తోందన్నారు. ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఈ ఆరోగ్య మేళాలో బీపీ, షుగర్ వంటి సాధారణ పరీక్షలతో పాటు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కృషి చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులను మరియు సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.






# మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ పట్ల అప్రమత్తత అవసరం

- జిల్లా వైద్యాధికారి డా. లలితా దేవి
- ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుంది
- 14-15 ఏళ్ల బాలికలకు వ్యాక్సిన్ తప్పనిసరి
- మెగా హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 14 (వార్త వేదిక సూర్య) :** మహిళలు తమ ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్యం తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితా దేవి సూచించారు. శనివారం రాజేంద్రనగర్ పరిధిలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇటీవలి కాలంలో మహిళల్లో గర్భాశయ (సర్వికల్) క్యాన్సర్ కేసులు



ఆందోళనకరంగా పెరుగుతున్నాయని డాక్టర్ లలితా దేవి ఆవేదన వ్యక్తం చేశారు. సరైన అవగాహన లేకపోవడం వల్లే చాలా మంది వ్యాధి ముదిరిన తర్వాత ఆసుపత్రులకు వస్తున్నారని, అలా కాకుండా ప్రాథమిక లక్షణాలు కనిపించినప్పుడే పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా హెల్త్ క్యాంపులు ఇలాంటి వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించే క్రమంలో టీకాల ప్రాధాన్యతను ఆమె నొక్కి చెప్పారు. 14 నుండి 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు హెచ్ పి వి(హ్యూమన్ పంపిల్లోమావైరస్) వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో వారికి గర్భాశయ క్యాన్సర్ వచ్చే ముప్పును 93 శాతం వరకు తగ్గించవచ్చని శాస్త్రీయంగా నిరూపితమైందని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించేలా చొరవ తీసుకోవాలని కోరారు. మహిళల ఆరోగ్యం కుటుంబానికి ఆధారం కాబట్టి, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, క్యాన్సర్ పై అపోహలు వీడి ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వైద్య సదుపాయాలను వాడుకోవాలని ఈ సందర్భంగా డి హెచ్ ఎం ఓ డాక్టర్ లలితా దేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.



## హైదర్ గూడా న్యూ బ్రిలియంట్ హై స్కూల్‌లో ఇంగ్లీష్ ఫెయిర్, సాంస్కృతిక కార్యక్రమాలు

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 14 (వార్త వేదిక సూర్య) :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్ హైదర్ గూడాలో ఉన్న న్యూ బ్రిలియంట్ హై స్కూల్‌లో శనివారం ఇంగ్లీష్ ఫెయిర్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సంజీవ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆకట్టు కున్నాయి. పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు చూపించిన ప్రతిభను ఆయన అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు సాయి యాదవ్ డాక్టర్ సంజీవ్‌ను షాలువాతో సన్మానించారు. గత 25 సంవత్సరాలుగా పాఠశాలను నిర్వహిస్తూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు విద్య అందిస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఇతర ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే తక్కువ ఫీజులతో విద్యను అందిస్తూ ప్రతి విద్యార్థిని సొంత బిడ్డలా చూసు కుంటారని తెలిపారు. న్యూ బ్రిలియంట్ హై స్కూల్‌లో చదివిన అనేక మంది విద్యార్థులు ప్రస్తుతం డాక్టర్లు, ఇంజినీర్లు, పోలీసులు వంటి రంగాల్లో దేశానికి సేవ చేస్తున్నారని అన్నారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న డాక్టర్ సంజీవ్ సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.



## వార్త వేదిక సూర్య కథనానికి స్పందన
# ఆర్జీకే కాలనీలో మురుగు సమస్యకు పరిష్కారం

ఎఫెక్ట్

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 14 ( వార్త వేదిక సూర్య) :** అత్తాపూర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ ఆర్జీకే కాలనీలో నెలకొన్న సమస్యపై ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు.





కాలనీలోని బ్లాక్--06 మరియు బ్లాక్-15 ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉండటం, అపరిశుభ్రత వంటి సమ స్యలపై ఇటీవల వార్త



వేదిక సూర్య లో కథనం వెలు వడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జల మండలి సేవరేజ్ మేనేజర్ ఖాదర్, సూపర్వైజర్ విన య్ వెంటనే స్పం దించి సిబ్బందితో కలిసి కాలనీకి చేరుకుని సమస్య ను పరిష్కరించారు. మురుగు నీటి సమస్యను నివారి స్తూ అవసరమైన శుభ్రపరిచే పనులు చేపట్టారు. సమస్యను త్వరగా పరిష్కరించిన అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన వార్త వేదిక సూర్య కు కూడా కాలనీ నివాసితులు అభినందనలు తెలిపారు.

# లార్‌దేవ్‌పల్లిలో శాస్త్రోక్తంగా బొడ్రాయి ప్రతిష్టాపన

### ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 14 (వార్త వేదిక సూర్య) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో బొడ్రాయి (నాభిశిల) పునఃప్రతిష్టాపన మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ




పండుగను కులమతాలకు అతీతంగా, గ్రామస్తులంద రూ ఒకే కుటుంబంలా కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఇంతటి ఘనమైన ఏర్పాట్లు చేసిన ఉమ్మడి దేవాలయ కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయ కమిటీ సభ్యులు ఎ. కృష్ణ యాదవ్, రావుల భాస్కర్, కాశమౌని అనిల్ ముదిరాజ్, శశిధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, దేవులపల్లి దాసు, నర్సింగ్, నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కోవాకుల బాబు, బొమ్మరాజు నరసింహ, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, దేవేందర్ గౌడ్, ధర్మేందర్ గౌడ్, శ్యామ్ యాదవ్, సురేష్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, వెంకటేష్, నర్సిరెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల రాకతో మైలార్‌దేవ్‌పల్లి పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభతో సంతరించుకున్నాయి.

# పదవతరగతి పరీక్షలు సవ్యంగా నిర్వహించాలి

- అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీరు ఏర్పాటు చేయాలి
- వేసవి దృష్ట్యా కుండలలో చల్లటి నీరు ఉంచాలి
- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్
- మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ



**నల్లగొండ బ్యూరో, మార్చి 14 (వార్తా వేదిక సూర్య)** ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా పదవతరగతి పరీక్షలు సవ్యంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శనివారం పదవతరగతి పరీక్షలు ప్రారంభం కాగా, నల్గొండ జిల్లా కేంద్రం లోని సైంట్ ఆల్ఫాన్స్, నల్గొండ మండలం దోమలపల్లి జెడ్ పి హెచ్ ఎస్, మునుగోడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అన్ని కేంద్రాలలో విద్యార్థుల హాజరు, గైర్హాజరు వివరాలను సంబంధిత పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లను అడిగి తెలుసుకున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీరు ఏర్పాటు చేయాలని, వేసవి దృష్ట్యా కుండలలో చల్లటి నీరు ఉంచాలని, టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులను ప్రధాన గేట్ వద్ద పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రంలోకి పంపించాలని చెప్పారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల డిపాజిట్ ను పోలీస్ భద్రతతో డిపాజిట్ చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలవద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రంలోకి ఇతరులేవరు వెళ్లకుండా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలు మూసివేసేలా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగరాదని,పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు.

## రాష్ట్ర బడ్జెట్లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలి: డివైఎఫ్ఐ



**నల్లగొండ బ్యూరో, మార్చి 14 (వార్తా వేదిక సూర్య)** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయం లో జిల్లా ఉపధ్యక్షులు గుండాల నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ.. రానున్న శాసన సభ బడ్జెట్ సమావేశం లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించి యువత స్వయం ఉపాధికి ప్రోత్సహించాలి. రాష్ట్రంలో రోజురోజుకు ఉద్యోగాలు లేక నిరుద్యోగం పెరిగిపోతుంది. నిరుద్యోగ నిర్మూలించడా నికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలి. రాజీవ్ యువ వికాస్ పథకం వెంటనే అమలు చేసి అర్హులైన నిరుద్యోగులకు రుణాలు ఇవ్వాలి. రానున్న బడ్జెట్ సమావేశంలో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలనారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, నాయకులు పోకల శశిధర్, ఖమ్మం పాటి ఆంజనేయులు, రాము, కార్తీక్, యాదగిరి,శివ,రఘు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్



**దేవరకొండ మార్చ్ 14 (వార్త వేదిక సూర్య):** శనివారం రోజు హైద్రాబాద్‌లో ఉప్పలలో దేవరకొండ నియోజకవర్గనికి చెందిన భారతి -చంద్రమౌళి గారి కూతురు వివాహ కార్యక్రమం ఉప్పల్ పిర్జాది గుడ కన్వెన్షన్ హాల్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్ ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు

**దేవరకొండ మార్చి14 (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి పట్టణంలో ఉన్నటువంటి షోల్డర్ తెలంగాణ స్కూల్ నందున ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ స్థాపించినటువంటి జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆ యొక్క స్కూలు యందున విద్యార్థిని విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు




పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ. జనసేన పార్టీ స్థాపించిన తర్వాత పోటీ చేయకుండా రెండవసారి ఎలక్షన్ వచ్చిన తర్వాత పోటీ చేసి రెండు చోట్ల ఓడిపోయి ముచ్చటగా మూడోసారి తెలుగుదేశం పార్టీతో బిజెపి పార్టీతో పొత్తు పెట్టుకుని 100% స్ట్రైక్ రేటుతో 21 21 సీట్లు గెలుచుకున్న మా పవన్ కళ్యాణ్ మా పవన్ కళ్యాణ్ గారికి మా ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే రానున్న రోజుల్లో కూడా తెలంగాణలో పార్టీ బలోపేతంకై పని చేస్తామని తెలంగాణలో కూడా అధికార దిశగా ముందడుగు వేస్తామని వారు అన్నారు. ఇప్పుడు జరుగుతున్న జనసేన పార్టీ సభ్యత్వంలో ప్రజలందరూ పాల్గొనచుకోవాలని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వాళ్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సాయి కిరణ్ వినోద్ గోపి శేఖర్ శివ అభి రియాజ్ మరియు జనసేన పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సంపుటి : 1, సంచిక : 288 వార్త వేదిక సూర్య || యాదాద్రి భువనగిరి ఆదివారం, మార్చి 15, 2026 ||

# మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలి

- ఆర్థికంగా వారి సొంతకాళ్లపై వారు నిలబడాలి
- మహిళలకు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తాం
- మహిళా సంఘాలుగా ఏర్పడితే ప్రభుత్వం ద్వారా రుణాలు ఇస్తాం
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





నల్లగొండ బ్యూరో, మార్చి 14 (వార్తా వేదిక సూర్య )

మహిళలను పురుషులతో సమానంగా, ఆర్థికంగా ఎదిగేలా చురుకుగా తయారు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని సెట్విన్ సంస్థలో కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ పొందిన 116 మంది మహిళలకు కుట్టు మిషన్లను, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఎవరు ఖాళీగా ఉండవద్దని, పట్టుదలతో ఏదో ఒక కోర్సులో శిక్షణ పొంది స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెట్విన్ శిక్షణ సంస్థ ను రాష్ట్రంలోనే నంబర్ వన్ సంస్థగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సంస్థ ద్వారా ఇప్పటివరకు 27 కోర్సులలో 1250 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ పొందిన మహిళలు సంఘాలుగా ఏర్పాటయితే వారు స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ద్వారా రుణాలు ఇప్పిస్తామని, అలాగే స్కూలు విద్యార్థుల యూనిఫాం కుట్టే పనిని సంఘాలకే అప్పచెబుతామని మంత్రి తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం వద్ద న్యాక్ శిక్షణ సంస్థ ఏర్పాటు చేసి దాని ద్వారా కూడా శిక్షణ ఇస్తున్నామని, 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంలో ఉందని, అలాగే నూతన కలెక్టరేట్ కూడా నిర్మాణంలో ఉందని, ఇవన్నీ పూర్తయితే ఎలక్ట్రీషన్, ప్లంబర్ తదితర కోర్సులలో శిక్షణ పొందిన వారికి ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు. అలాగే కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్లుగా నియమిస్తామని మంత్రి వెల్లడించారు. నల్గొండ సెట్ విన్ ద్వారా ఇంకా మరిన్ని కోర్సులను ఏర్పాటు చేయాలని, అందరికీ పని చూయించాలని, మహిళలు ఎప్పుడు చురుకుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పిల్లల చదువు, అభివృద్ధికి మహిళలు ,పురుషులు కలిసి పని చేస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ త్వరలోనే మూసి ప్రక్షాళన చేపట్టనున్నామని, మూసి వల్ల భూగర్భ జలాలు కలుషితమై నల్గొండ జిల్లాలోని 30 లక్షల మంది ప్రజలు బాధపడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మొదటి దశలో 21 కిలోమీటర్లు, రెండవ దశలో మరో 21 కిలోమీటర్లు మూసి ప్రక్షాళనకు టెండర్లు పిలువైన ఉన్నదని , ప్రభుత్వం చేపట్టిన ఈ మంచి కార్యక్రమానికి ప్రతిపక్షాలు ఎవరు అడ్డుపడవద్దని కోరారు .డిండి ప్రాజెక్టు పై మంత్రి మాట్లాడుతూ గతంలో చెప్పిన ప్రకారం డిండి ప్రాజెక్టు టెండర్లు పిలిచి వెంటనే పనులు ప్రారంభించాలని రాష్ట్ర నీతిపారుదల శాఖ మంత్రి కి ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నాయిపుణ్యాభివృద్ధి ద్వారా స్వయం ఉపాధి కలి--ంచాలన్న ఉద్దేశంతో గతంలో కేవలం జంట నగరాగాలకు మాత్రమే పరిమితమైన సెట్విన్‌ను జిల్లాలకు విస్తరించడం జరిగిందని, ప్రతి సంవత్సరం 25,000 మందికి శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఇంట్లో ఖాళీగా ఉండకుండా ఏదో ఒక కోర్సులో శిక్షణ పొందాలని, సెట్విన్ ద్వారా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధి చూసుకోవాలని, స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యులు గారు చేరితే బ్యాంకు నుండి రుణాలు ఇప్పిస్తామని, 10 నుండి 15 మంది ముందుకు వస్తే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కింద సహకారం అందిస్తామని, ప్రభుత్వం ద్వారా యూనిఫార్మ్ కుట్టించే అవకాశం తో పాటు, ఇతర ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. రాబోయే కాలంలో ఈవి వాహనాలు, ఆటో ట్రాలీలకు మంచి డిమాండ్ ఉందని, ఇలాంటివన్నీ నేర్చుకోవాలని, నేర్చుకున్న శిక్షనను వదిలివేయకుండా ఉద్యోగాలు చూసుకోవాలని తెలిపారు.

సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కుట్టుమిషన్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, సెట్విన్ ప్రిన్సిపల్ రేణుక, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక



దేవరకొండ మార్చి 14(వార్త వేదిక సూర్య):

పల్లా నర్మద - శ్రీనివాస్ రెడ్డి కుమారుడు వివాహ వేడుకల్లో భాగంగా నేడు హైద్రాబాద్ లోని మన్నెగూడ సాగర్ రోడ్ ఆర్టీవో ఆఫిస్ ఎదురుగా ఎంబీర్ సార్థ కన్వెన్షన్ హాల్ - 2లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అజ్మాపూరం గ్రామానికి చెందిన భారతి - చంద్రమౌళి గారి కుమార్తె జ్యోత్స్న - పవన్ తేజ గార్ల వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, ఆంధ్ర రాజేష్,చంద్రమౌళి, కొండల్ (యస్ ఐ ) ఉప సర్పంచ్ గోవర్ధన్, ఉమామహేశ్వర్,శ్రావణ్, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

సమాజంలో మత సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందించి మానవత్వమే పరమావధిగా సాగే పవిత్ర మాసం రంజాన్ నేనావత్ బాలు నాయక్



దేవరకొండ మార్చి14 (వార్త వేదిక సూర్య):

చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి పాల్గొని, అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు,ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.





చింతపల్లి సాగర్ హైవే పై గల శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాతా దేవాలయం జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్.

-దేవరకొండ మార్చి 14(వార్తా వేదిక సూర్య)

## విబిజి రామ్ బిల్లును రద్దు చేయాలని.. పనిచోట కార్మికుల నిరసన

ఉపాధి హామీ రక్షించుకోవడం కోసం

కార్మికులు ఉద్యమించాలి

నారీ ఐలయ్య పాలడుగుప్రభావతి పిలుపు



నల్లగొండ బ్యూరో, మార్చి 14 (వార్తా వేదిక సూర్య)

కేంద్ర బిజెపి సర్కార్ తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టం వ్యవసాయ కూలీలకు తీవ్ర నష్టం చేసేదిగా ఉందని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు. శనివారం నల్లగొండ మండలంలోని పెద్ద సూరారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనిచేసే చోట విబిజీ రాంజీ బిల్లును రద్దు చేయాలని కార్మికులు నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఉపాధి కార్మికులను ఉద్దేశించి ఐలయ్య, ప్రభావతి మాట్లాడుతూ..ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ కూలీలు పని అడిగే హక్కుని కోల్పోతున్నారు. ఈ చట్టం వలన ఇప్పటికే వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ప్రతిరోజు ఉపాధి హామీ కూలీల కండ్ల ఫోటోలు తీయడం ,నాలుగు గంటల తర్వాత గ్రూప్ ఫోటో తీయడం కండ్ల ఫోటోలు తీసే సందర్భంలో అవి సరిగా నమోదు కాకపోవడం దానివల్ల కొందరు పని చేయలేక ఇంటికి తిరిగిపోతున్నారు.ఈ ఫోటోలు తీసేటటువంటి దానిని వెంటనే ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం అయిద్వా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నవి.ఉపాధి హామీ కార్మికుల పనిని తొలగించడం కోసమే విబిజి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి బిజెపి సర్కార్ పేదల నోట్లో మట్టి కొడుతుందని అలాగే ఉపాధిని దెబ్బతిస్తుందని విమర్శించారు. గతంలో చట్టం వచ్చిన నాటి నుండి నేటి వరకుకేంద్ర ప్రభుత్వం 90% ,రాష్ట్రప్రభుత్వం 10 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టంలో చెల్లించవలసి ఉండగా బీజేపీ సర్కార్ తీసుకువచ్చిన విబి జి రాంజీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% చెల్లించాలని కొత్త నిబంధన పెట్టి ఉపాధి పని లేకుండా చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వాలు 40% నిధులు చెల్లించడానికి ముందుకు రాకపోతే వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు దొరకవు.వ్యవసాయ కూలీలు సంఘటితమై ఉపాధి హామీ పనులను కాపాడుకోవాలని విబిజి రాంజీ చట్టం రద్దు అయ్యేంత వరకు పోరాటం చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, ఐద్వాజిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ, ఉపాధి కూలీల గ్రామ అధ్యక్షురాలు ఆల్దాసు జానకమ్మ, ఉపాధ్యక్షులు చింత మమత. ప్రధాన కార్యదర్శి సూరెడ్డి సునీత సహకార దర్శులు కొండల్ రెడ్డి. కల్పన నాయకులు ఎర్ర రజిత. అన్నపూర్ణ. చింతా మమత. వాకిటి సుజాత. గుండు యాదమ్మ. కోట్ల వెంకటరెడ్డి. ఎర్ర మాద కొండల్ రెడ్డి. ఉండే శైలజ. ముసుకు కవిత. జక్కల పద్మమ్మ. చింత ఎల్లమ్మ. పందిరి సుశీల తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ సర్కిల్‌లో ఘనంగా 'ఈ-వేస్ట్' సేకరణ

99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక డ్రైవ్

నేడు హుడా కాలనీలో భారీ ర్యాలీ: జోనల్ కమిషనర్

మైలర్ దేవ్ పల్లి, మర్చి 14 (వార్త వేదిక సూర్య) :

జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోన్, అత్తాపూర్ సర్కిల్-20 పరిధిలో శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ వేస్ట్) సేకరణ కార్యక్రమాన్ని అధికారులు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.హైదగూడలోని జనప్రియ అపార్ట్‌మెంట్, రాజపుష్ప అపార్ట్‌మెంట్లతో పాటు సర్కిల్ పరిధిలోని ఆరు వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఈ-వేస్ట్ సేకరించారు. పాడైపోయిన మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, చార్జర్లు, పాత బ్యాటరీలు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రజలు స్వచ్ఛందంగా అందజేశారు. వ్యర్థాలను అందించిన వారి వివరాలను (మొబైల్ నంబర్, ఈమెయిల్) ఆన్‌లైన్ లో నమోదు చేసి, వారికి తక్షణమే రివార్డ్ పాయింట్లు మరియు ప్రశంసా పత్రాలను (సర్టిఫికెట్స్) ఈమెయిల్ ద్వారా పంపించడం విశేషం. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌తో పాటు సర్కిల్ స్థాయి అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో ఈ-వేస్ట్ నిర్వహణ కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సేకరణ కార్యక్రమాన్ని రేపు (ఆదివారం) కూడా కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు. మార్చి 15న అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హుడా కాలనీలో భారీ ఎలక్ట్రానిక్ వేస్ట్ డ్రైవ్ ర్యాలీ నిర్వహించనున్నారు. జోనల్ కమిషనర్ స్వయంగా ఈ ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. స్థానిక ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పాత ఎలక్ట్రానిక్ వస్తువులను అధికారులకు అప్పగించాలని కోరారు.







## నూతన వదువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్

దేవరకొండ మార్చి 14 (వార్తా వేదిక సూర్య):

బిల్యా నాయక్ అబిమాని జాటోత్ గోపి నాయక్ సోదరుడు జాటోత్ జైపాల్-పావనీల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఈ కార్యక్రమంలో రాజు నాయక్,మోతిరాం నాయక్,జాటోత్ రాజు నాయక్, జైపాల్ నాయక్, గోపి తదితరులు పాల్గొన్నారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ మార్చ్ 14 (వార్త వేదిక సూర్య):

దేవరకొండ మండలం పడమటిపల్లి శుభమస్తు గార్డెన్ లో జరిగిన దేవరకొండ పట్టణంలోని ఇరానీ టీ స్టాల్ ఆంజనేయులు-మమతల వివాహ వేడుకలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## వేసవికాలం నీళ్ల సమస్య ఉండకూడదు

కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి



దేవరకొండ మార్చి 14 (వార్త వేదిక సూర్య):

కొండమల్లేపల్లి పట్టణంలో 12వ వార్డులో పడైపోయినా పాత మోటర్ ను తొలగించి.. నూతన మోటర్ ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించడం జరిగింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య వార్డు మెంబర్స్ అందుగుల పూజ వెంకటయ్య, వస్కుల స్వప్న శ్రీను మరియు వెంకటేష్, ప్రభు, కోటయ్య, వెంకటయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పిఎసిఎస్ మాజీ చైర్మన్ పిసిసి సభ్యులు జాలే లినరసింహారెడ్డి



దేవరకొండ మార్చి 14 (వార్త వేదిక సూర్య):


శనివారం రోజున చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామానికీ చెందిన శ్రీమతి శ్రీ గుండాల లక్ష్మమ్మ ముత్యాలు గార్ల కుమారుడు (హరీష్, అనూష)ల పోలేపల్లి క్రాస్ రోడ్డులోని ధనలక్ష్మి గార్డెన్‌లో జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పిసిసి సభ్యులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ జాలే నరసింహారెడ్డి పాల్గొని శుభాకాంక్షలు వాళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్ప తిరుపతి రెడ్డి, బందెల తిరుపతయ్య, మరియు తదితరులు తదితరులు పాల్గొన్నారు.







# గ్యాస్ కొరత





- హోటల్లో కట్టెల పొయ్యి పై వంట
- పలుచోట్ల టిఫిన్, భోజన సెక్షన్లు బంద్
- బిర్యానీ కి మాత్రమే పరిమితం

**నల్లగొండ టౌన్, మార్చి 14 (వార్త వారధి సూర్య):**
పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో వంట గ్యాస్ కొరత ఆందోళన కలిగిస్తుంది. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లు సరిపడా సరఫరా కావడం లేదు. దీంతో హోటళ్ళు, రెస్టారెంట్లు తాత్కాలికంగా మూతపడుతున్నాయి. నల్లగొండలోని అతి పెద్దదైన వెంకటరమణ బార్ అండ్ రెస్టారెంట్ లో టిఫిన్, భోజన సెక్షన్లను ఇప్పటికే పూర్తిగా నిలిపివేశారు. బిర్యానీతో పాటు మరికొన్ని నాన్ వెజ్ వంటకాలను మాత్రం కట్టెల పొయ్యిపై వండుతున్నారు. వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని, ఆర్థికంగా నష్టపోతున్నామని బార్ అండర్ రెస్టారెంట్ నిర్వాహకులు వాపోతున్నారు. రోజుకు ఎనిమిది నుంచి పది సిలిండర్లు వినియోగం అవుతాయని.. ప్రస్తుతం వాణిజ్య సిలిండర్లు సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో కట్టెల పొయ్యి పై ఆధారపడుతున్నామని చెప్పారు. పెద్దపెద్ద బార్ అండ్ రెస్టారెంట్లకు రోజుకు కనీసం నాలుగు సిలిండర్లు అయినా సరఫరా అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. పలు వంటకాలకు సంబంధించిన సెక్షన్లను మూసివేయడంతో నిత్యం రద్దీగా ఉండే రెస్టారెంటు వెలవెలపోతుంది. నల్లగొండలోని వెంకటరమణ బార్ అండ్ రెస్టారెంట్ లో కట్టెల పొయ్యి పై బిర్యానీ వండుతున్న సిబ్బంది. నల్లగొండలోని వెంకటరమణ బాట్ అండ్ రెస్టారెంట్లో ఏర్పాటుచేసిన పోస్టర్ నల్లగొండలోని వెంకటరమణ బార్ అండ్ రెస్టారెంట్లో కట్టెల పొయ్యి పై వంటలు చేస్తుండడంతో నిరుఉపయోగంగా ఉన్న వంట గ్యాస్ పొయ్యిలు.

# నార్సింగి సర్కిల్‌లో చెత్త వేరు చేయడంపై అవగాహన కార్యక్రమం

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 14 (వార్త వేదిక సూర్య) :**
నార్సింగి సర్కిల్ పరిధిలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ, శనివారం డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోకాపేట్‌లోని పోలోమి అవంతి అపార్ట్‌మెంట్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వాల్సిన విధానంపై అపార్ట్‌మెంట్ నివాసితులకు మరియు హౌస్‌కీపింగ్ సిబ్బందికి వివరించారు. అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ సత్తిరెడ్డి ఆధ్వర్యంలో గార్బేజ్ స్టిక్కర్లను పంపిణీ చేసి, చెత్తను వర్గీకరించి ఇవ్వడం ద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని తెలియజేశారు. అదేవిధంగా హౌస్‌కీపింగ్ సిబ్బంది, మేడ్స్‌కు చెత్తను సరైన విధంగా వేరు చేసి సేకరించే విధానంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ ఈసీ సభ్యులు, హౌస్‌కీపింగ్ సిబ్బంది, మేడ్స్ మరియు నివాసితులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ కేసుల నిందితులపైన వెంటనే చర్యలు తీసుకోవాలి

**యాదగిరిగుట్ట మార్చి 14 (వార్త వేదిక సూర్య) :**



యాదగిరిగుట్ట పట్టణంలో మీడియా సమావేశంలో దళిత ఐక్య వేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు మాట్లాడుతూ మోటకొండూర్ మండలం నాంచారిపేట గ్రామం గంధమల్ల కరుణాకర్ కు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ కేసులో నిందితులైన వారిని తక్షణమే రిమాండ్ చేయాలని కోరడం జరిగింది. నేటి ఆధునాతన కాలంలో కూడా కులం చేత అవమానించబడటం అనాగరికమని ఇది భారత రాజ్యాంగాన్ని దిక్కరించడమే అని, తెలంగాణలో ఈ మధ్య దళితుల పైన వేధింపులు మితిమీరుతున్నాయని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని చట్టపరంగా శిక్షించాలి. విచారణ పూర్తి అయినందున వారిని రిమాండ్ తీసుకోవాలని లేని యెడల దళిత ఐక్య సంఘాలు మరియు ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ మరియు సామాజిక సంఘాలు పక్షాన ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, లింగ స్వామి, ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ నారాయణ, పట్టణ అధ్యక్షులు బూడిద సింహాద్రి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నీలం మధు ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు

**నీలం మధు ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన టీఎంపీఫ్ రాష్ట్ర కార్యదర్శి గదగూటి మహేందర్**



**మహేశ్వరం, మార్చ్ 14, వార్త వేదిక సూర్య**
కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలను మహేశ్వరంలో ఘనంగా నిర్వహించారు. నీలం మధు ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా టీఎంపీఫ్ రాష్ట్ర కార్యదర్శి గదగూటి మహేందర్ పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. నీలం మధు ముదిరాజ్ మరెన్నో పుట్టినరోజు వేడుకలు ఇలాగే జరుపుకోవాలని రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని గదగూటి మహేందర్ ముదిరాజ్ కోరారు. నీలం మధు ముదిరాజ్ నిత్యం పేద ప్రజలకు సహాయం చేస్తూ ప్రజల్లో ఉండే నాయకుడు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడు నీలం మధు ముదిరాజ్ అని మహేందర్ ముదిరాజ్ అన్నారు. నీలం మధు ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా మహేశ్వరంలో మహేందర్ ముదిరాజ్ పేద ప్రజలకు గ్రామపంచాయతీ సిబ్బందికి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ కు టీఎంపీఫ్ రాష్ట్ర కార్యదర్శి గదగూటి మహేందర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.












రాజేంద్రనగర్ సర్కిల్-19 జీహెచ్ఎంసీ పరిధిలో శనివారం ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఈ-వేస్ట్ కలెక్షన్ డ్రైవ్‌ను జోనల్ కమిషనర్ మంద మకరందసందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ అత్యంత అవసరమని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లలో ఉన్న పాత మొబైళ్లు, చార్జర్లు, కంప్యూటర్ విడిభాగాలు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సేకరణ కేంద్రాలకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిపిఓ, రిసోర్స్ పర్సన్స్ (ఆర్‌పీలు) మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.

-మైలర్ దేవ్ పల్లి, మర్చి 14 (వార్త వేదిక సూర్య)



## రాష్ట్రంలోని కార్మికుల సమస్యలు
# అసెంబ్లీలో చర్చించాలి

**సిఐటియు జిల్లా 13 వ మహాసభలో రాష్ట్ర కోశాధికారి రాములు**

**నల్లగొండ బ్యూరో, మార్చి 14 (వార్తా వేదిక సూర్య)**
రాష్ట్రంలోని కార్మికుల సమస్యలు అసెంబ్లీలో చర్చించాలని, ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కారానికి కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ అమలు చేయబోమని తీర్మానం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలోని పెద్ద బండ ఎఫ్సీఐ ఫంక్షన్ హాల్ లో సీఐటీయూ నల్గొండ జిల్లా 13వ మహాసభలు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, డబ్బి కార్ మల్లేష్, ఎండి సలీం వీ.భూ లక్ష్మి లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాములు మహాసభలు ప్రారంభించి మాట్లాడుతూ.. 4 లేబర్ కోడ్లు అమలు చేయం అని కేరళ రాష్ట్రంలోని వామపక్ష ప్రభుత్వం ఇప్పటికే తీర్మానం చేసిందని తెలంగాణ అసెంబ్లీలో కూడా తీర్మానం చేయాలి డిమాండ్ చేశారు రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాలు సవరించకుండా కాలయాపన చేయడం వల్ల సుమారు కోటి మంది కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024 జనవరిలో డ్రాఫ్టు ఇచ్చి పెండింగ్ లో పెట్టింది. రెండు సంవత్సరాలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వేతనాలు సవరించకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. హైకోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కు పిఆర్సి గడువు ముగిసి 2 సంవత్సరాలు గడిచినా వేతన సవరణ చేయలేదు. 2023 జూలై నుండి అమలు కావాల్సిన పిఆర్సి వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.. కాంట్రాక్టు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వారి సర్వీసులు క్రమబద్ధీకరించాలని, పెన్షనర్స్, రిటైర్మెంట్ ఎంప్లాయిస్ బకాయిలు పూర్తిగా చెల్లించాలని, ప్రధానంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు.స్కీం వర్కర్స్, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఐకెపి వివోఏ, ఫీల్డ్ అసిస్టెంట్స్, నేషనల్ హెల్త్ మిషన్, మిషన్ భగీరథ తదితర ఉద్యోగులకు కనీస వేతనం రూ.26,000/- లకు తగ్గకుండా నిర్ణయించాలి. కార్మిక చట్టాలు అమలు చేయాలి. గ్రామ పంచాయితీ కార్మికులకు ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని, పర్మినెంట్ చేయాలని, బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి. ప్రస్తుతం పనిచేస్తున్న 3,797 మంది విఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి. భవన నిర్మాణ కార్మికులకు సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి. వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతి ఉపసంహరించుకోవాలి. సహజ మరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి. హమాలీలకు, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్కు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. వెల్ఫేర్ బోర్డు స్కీమ్లు అమలు చేయాలి. అన్నిరకాల హాస్టల్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు ఇవ్వాలి. కనీస వేతనం రూ.26,000/-లు ఇవ్వాలి. ఆర్టీసిలో ప్రైవేట్ వారికి ఎలక్ట్రిక్ బస్సులు ఇవ్వకుండా ఆర్టీసికి ఇవ్వాలి. ప్రభుత్వమే ఆర్టీసిని నిర్వహించాలని కోరుతున్నాం. రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వివిధ రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరాలని కోరుతున్నాం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 3వ బడ్జెట్ పెడుతున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంలో అనేక వాగ్దానాలు చేసింది. ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగానైనా నిర్దిష్టంగా చర్చించి పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి గత మూడు సంవత్సరాలుగా జరిగిన కార్యక్రమాలను నివేదిక ప్రవేశపెట్టగా 33 మండలాల నుండి చర్చల్లో పాల్గొని ఏకగ్రీవంగా ఆమోదించినారు. మార్చు 16 నుండి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కార్మికులకు రావాల్సిన వాటా కోసం జరిగే చలో హైదరాబాద్ మహాసభ ప్రారంభానికి ముందు జిల్లా అధ్యక్షులు చిన్నపాటి లక్ష్మీనారాయణ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లులి హాజరై కార్మిక పోరాటాలకు రైతాంగం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని కార్మిక కలిసేగా ఐక్యతతో కేంద్ర ప్రభుత్వం విధానాలపై పోరాటాలు చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి భనాల పరిపూర్ణ చారి ,జిల్లా ఉపాధ్యక్షులు మల్లు గౌతంరెడ్డి, అవుత సైదులు, బి ప్రమీల, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, చింతపల్లి బయన్న, నల్ల వెంకటయ్య, కానుగు లింగస్వామి, సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, జిల్లా నాయకులు జిట్టా నగేష్ పెంజర్ల సైదులు రొండి శ్రీనివాస్, లకపాక రాజు అద్దంకి నరసింహ ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం భవన నిర్మాణం హమాలీ ట్రాన్స్పోర్ట్ పవర్లూమ్ తదితర సిఐటియు అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పోలే సత్యనారాయణ చవిటి వెంకటమ్మ బొందు పార్వతి, పొన్న అంజయ్యా, సలివొజు సైదాచారి జింజరాల శ్రీనివాస్, అనురాధ, సునీత శ్రీ వాణి దయానంద్ వరికుప్పల ముత్యాలు చేరిపోతుల ధనంజయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు రాష్ట్ర బడ్జెట్‌లో 1500 కోట్లు కేటాయించాలి

**చేనేత కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు**



**యాదాద్రి భువనగిరి మార్చి 14 (వార్తా వేదిక సూర్య):**
చేనేత పరిశ్రమ పరిరక్షణ, ప్రభుత్వ హామీల అమలుకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో చేనేతకు 1500 కోట్లు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని వృత్తిదారుల భవనంలో చేనేత కార్మికుల సమావేశం బోడ ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, నేతన్న బీమా, దాదాపు ఏడాదిన్నర గడచిన నిధుల లేమితో ఇప్పటికి అమలు కాలేదని, త్రిఫ్ట్ పొదుపు పథకంలో కార్మికులు ప్రతినెల ఆర్ డి (వన్) కడుతున్నప్పటికి, ప్రభుత్వం జమ చేయవలసిన ఆర్ డి (టూ) లో దాదాపు పది నెలలుగా పెండింగ్ ఉన్నాయని తెలిపారు. చేనేత కొత్త పెంక్షన్ల కోసం నేతన్నలు ఏండ్లుగా ఎదిరిచూస్తున్నారని, చేనేత కార్మికుడు మరణిస్తే చెల్లించవలసిన ఎక్సీ గ్రేషియా సంవత్సరాలు గడచిన బాధిత కుటుంబాలకు అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. చేనేత పరిశ్రమ పరిరక్షకు హామీల అమలుకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో 1500 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు చెన్న రాజేష్, కూరపాటి అంజయ్య,అంబటి రమేష్, రచ్చ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# చాపాడు పరిధిలోని ఖాదరపల్లి గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**రికార్డులు లేని 16 వాహనాలు స్వాధీనం**

**14 సస్పెక్ట్ షీటర్లు, రెడ్ శాండల్ స్మగ్లర్లుకు కౌన్సిలింగ్**

**అనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు...**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక**

కడప, మార్చి 14 (వార్తా వేదిక సూర్య)

శనివారం తెల్లవారుఝామున జిల్లాలోని మైదుకూరు సబ్ డివిజన్ చాపాడు పరిధిలోని ఖాదరపల్లి గ్రామంలో " ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా మైదుకూరు డి.ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఖాదరపల్లి గ్రామంలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు మరియు అనుమానితుల ఇళ్లలో, అనుమానిత ప్రాంతాల్లో వేటకొడవళ్లు, బాంబులు మరియు నిషేధిత ఆయుధాల కొరకు అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. తనిఖీ ల్లో రికార్డులు లేని 16 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తక్కువ ధరకు ఇస్తున్నారని రికార్డులు లేని వాహనాలు కొనుగోలు చేయ వద్దని, కొనుగోలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు సూచించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు, రెడ్ శాండల్ స్మగ్లర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా మీరు మీ పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై, ఉమెన్ సేఫ్టీ గురించి మైదుకూరు డి.ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి లేదా అనుమానితుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారమివ్వాలని మైదుకూరు డి.ఎస్పీ శ్రీరాజేంద్ర ప్రసాద్ సూచించారు.కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్‌లో మై మైదుకూరు రూరల్ సి.ఐ శివ శంకర్, ఖాజీపేట సి.ఐ వంశీధర్, బద్వేల్ సి.ఐ క్రిష్ణయ్య మరియు ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.







## సాయినగర్ కాలనీలో సమస్యకు తక్షణ పరిష్కారం

మోత్కూరు, మార్చి 14 (వార్త వేదిక సూర్య):

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు సాయినగర్ కాలనీలో దారి లేక ఇబ్బందులు పడుతున్నామని శనివారం ఆ కాలనీవాసులు సమస్యను స్థానిక కౌన్సిలర్ మెంట రమణ నగేష్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సమస్యపై. వెంటనే స్పందించి డోజర్‌ను తీసుకువచ్చి కాలనీలో పేరుకుపోయిన చెట్లు, చెత్తను తొలగించి ప్రజలకు వెళ్లేందుకు దారిని సర్దుబాటు చేయించారు. అదేవిధంగా కొద్ది రోజులుగా పేరుకుపోయిన చెత్తను తొలగించి, మోరీలను కూడా శుభ్రం చేయించారు.దీంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకుని కౌన్సిలర్ మెంట రమణ నగేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారి కిరణ్, మహ్మద్ షాకీరుద్దీన్, నరేందర్ రెడ్డి, అన్నెపు రవి, వీరమల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో మహిళ అత్మహత్య

తాండూర్, మార్చి 14 (వార్తా వేదిక సూర్య)



అప్పుల బాధ తట్టుకోలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం లో చోటు చేసుకుంది. తాము ఇచ్చిన లక్ష రూపాయలు వెంటనే చెల్లించాలంటూ వడ్డీ వ్యాపారులు చేసిన వేధింపులు తట్టుకోలేక, పురుగుల మందు తాగి ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే.... తాండూరు మండలం సిరిగిరి పెట్ కు చెందిన లక్ష్మి అప్పుల బాధకు ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి భర్త తెలిపిన వివరాల ప్రకారం.. తన భార్య లక్ష్మి స్థానికంగా ఉండే హనుమంత్ రెడ్డి వద్ద లక్ష రూపాయలు అప్పుగా తీసుకున్నారు. పంటలు పండకపోవడంతో గడువులోగా డబ్బు చెల్లించలేకపోయారు. దీంతో హనుమంత్ రెడ్డి దంపతులు లక్ష్మిపై ఒత్తిడి పెంచారు. సమయం ఇవ్వాలని ప్రాధేయపడినా వినకుండా, ఊరిలో అందరూ చూస్తుండగానే అసభ్య పదజాలంతో దూషించి, సూటిపోటి మాటలతో తీవ్రంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేసాడు. నిందితులు చేసిన అవమానాన్ని భరించలేక లక్ష్మి తీవ్ర మనస్తాపానికి గురై, తన వల్ల కుటుంబానికి అవమానం జరిగిందన్న బాధతో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడిందని తెలిపారు. మేము పొలం అమ్మి అయినా మీ బాకీ తీరుస్తామని చెప్పాం, కానీ వారు కనికరం లేకుండా మాట్లాడారు. ఇప్పుడు నా పిల్లలు తల్లి లేని అనాథలయ్యారు అని మృతురాలి భర్త ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై స్థానిక పోలీస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వైసీపీకి అలేఖ్య బాణం...

విజయవాడ, మార్చి 14, (న్యూస్ పల్స్)

నందమూరి తారకరత్న భార్య అలేఖ్య రెడ్డి పొలిటికల్ ఎంట్రీ పై అప్పుడే అనేక రకాల చర్చలు ప్రారంభం అయ్యాయి. ఏమో రాజకీయాల్లోకి రావచ్చు అన్న మాటలతో నందమూరి అభిమానులతో పాటు టిడిపి మద్దతుదారులలో ఒక ఆసక్తిని రేకెత్తించింది. రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్నట్లు అలేఖ్య రెడ్డి ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. అయితే ఆమె వైసీపీ మాజీ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డికి సమీప బంధువు. దీంతో ఆమె పొలిటికల్ ఎంట్రీ పై భిన్న కామెంట్స్ వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు అలేఖ్య రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఒకరకమైన గందరగోళానికి దారితీస్తున్నాయి. తారకరత్న మృతి చెంది మూడేళ్లు అవుతోంది. అయితే ఆమెకు అత్తింటి వారి నుంచి ఆశించిన స్థాయిలో మద్దతు లేదని ఆమె మాటల్లోనే అర్థమవుతోంది. అదే సమయంలో చంద్రబాబు, బాలకృష్ణ విషయంలో ఆమె సాఫ్ట్ గానే ఉన్నట్లు కనిపిస్తున్నారు.లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న తారకరత్న అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. కానీ ఆయన భార్య అలేఖ్య రెడ్డి మాత్రం ఒంటరిగానే ఉంటున్నారు. ఈ క్రమంలో తాజాగా కొన్ని ఇంటర్వ్యూలో రాజకీయపరమైన ప్రకటనలు చేశారు. ఆమె నందమూరి వారి కోడలు కావడంతో పొలిటికల్ ఎంట్రీ అనగానే టిడిపిలో అడుగుపెడతారని భావిస్తారు. కానీ అలేఖ్య రెడ్డి మాత్రం తాను రాజకీయాల్లోకి వస్తాను కానీ.. అందుకు ఏ పార్టీ సరైనది అని నిర్ధారించుకోలేదని చెప్పారు.అలేఖ్య రెడ్డిమాటలు చూస్తే మాత్రం ఆమె నందమూరి కుటుంబం పై అసంతృప్తితో ఉన్నట్లు కనిపిస్తున్నారు. అలేఖ్య రెడ్డిని పెద్దలకు ఇష్టం లేకున్నా ప్రేమ వివాహం చేసుకున్నారు తారకరత్న. కుటుంబ సభ్యుల సంపూర్ణ అంగీకారం లేకుండానే వారి వివాహం జరిగినట్లు ఆమె మాటల్లోనే అర్థమవుతోంది. అయితే ఇటువంటి అసంతృప్తితో ఉన్న క్రమంలో ఆమె పొలిటికల్ ఎంట్రీ ప్రకటన చేయడం మాత్రం ఆసక్తి రేపుతోంది. పైగా విజయసాయిరెడ్డి సమీప బంధువు కావడం.. ఆయన ఆ కుటుంబానికి అండగా నిలుస్తుండడం చూస్తుంటే మాత్రం ఆయనతో కలిసి ఏదైనా నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈ అవకాశాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పకుండా తమకు అనుకూలంగా మార్చుకోగలదు. ఎందుకంటే ఇప్పటికే లక్ష్మీపార్వతిని ఇలానే టిడిపి నాయకత్వం పై ప్రయోగిస్తోంది.ఇప్పటికే లక్ష్మీపార్వతి చంద్రబాబు తో పాటు నందమూరి కుటుంబాన్ని టార్గెట్ చేసుకుంటూ వస్తున్నారు. చంద్రబాబుపై ఘాటు వ్యాఖ్యలు చేయాలంటే నందమూరి కుటుంబం పై సాఫ్ట్ కార్నర్ తో మాట్లాడుతుంటారు. అలాగే నందమూరి కుటుంబ సభ్యులకు కూడా విమర్శలు చేస్తుంటారు. జూనియర్ ఎన్టీఆర్ విషయంలో లక్ష్మీపార్వతి కన్నీరు కారుస్తుంటారు. అందుకే ఇప్పుడు అలేఖ్య రెడ్డిని పార్టీలోకి తీసుకొని.. టిడిపి నాయకత్వంతో పాటు నందమూరి కుటుంబాన్ని టార్గెట్ చేయవచ్చు. ఇటువంటి రాజకీయాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీది అందివేసిన చేయి. అందుకే అలేఖ్య రెడ్డి పొలిటికల్ ఎంట్రీ ప్రకటన ఏపీలో హాట్ టాపిక్ అవుతోంది. ఆమె ప్రయాణం ఎలా ఉండబోతుంది? ఆమె ఎవరు వదిలిన బాణం అన్నది తెలియాల్సి ఉంది.

## మొక్కజొన్న పంటకు నిప్పు



అనంతపురం, మార్చి 14 (వార్తా వేదిక సూర్య)

పెద్దపప్పూరు మండలం చెర్లోపల్లిలో రైతు శివ నారాయణ రెడ్డికి చెందిన మొక్కజొన్న పంటకు గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం నిప్పు పెట్టారు. మంటల్లో సుమారు ఒకటిన్నర ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న కాలిపోయింది. పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడంతో బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## దొంగిలించిన ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

మహబూబ్‌నగర్, మార్చి 14 (వార్తా వేదిక సూర్య)



జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలంలోని కొత్తూరు, మిడ్జిల్ గ్రామాలలో ఇటీవల చోరీకి గురైన రెండు ట్రాక్టర్లను పోలీసులు కేవలం ఒకే రోజులో రికవరీ చేసి రైతులకు అప్పగించారు. ఈ సంఘటనతో ప్రజల్లో పోలీసులపై నమ్మకం మరింత బలపడింది. మిడ్జిల్ పోలీస్ టీమ్ చూపిన అంకితభావం, టీమ్ వర్క్ ప్రశంసనీయం. ఎస్సై శివనాగేశ్వర నాయుడు బృందం ఈ రికవరీని సాధించింది. వారి పనితీరును డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు.

## నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిద్దాం

**16న డి సి ఎల్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేద్దాం**

**ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపనేని హరికృష్ణ పిలుపు**




తిరుపతి, మార్చి 14 (వార్తా వేదిక సూర్య)

కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను కుట్రపూరితంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి తీసుకురానిందని దీనిని ప్రతి కార్మికుడు వ్యతిరేకించాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ పిలుపునిచ్చారు. శనివారం తిరుపతి నారాయణపురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో ఐఎఫ్టియు నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు ఆ తరువాత అనేక ప్రజా ఉద్యమాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం తుడిచిపెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 1926 ట్రేడ్ యూనియన్ చట్టానికి సవరణలు ప్రతిపాదించి కార్మికుల ప్రాథమిక హక్కు అయినా సమ్మె హక్కును పూర్తిగా దెబ్బతీయడానికి కేంద్రం కుట్రలు చేస్తోందన్నారు. మేడే పోరాటం ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్చి వేస్తున్నారని, వేతనాన్ని లెక్కించే పద్ధతిని వర్తింపజేసే పద్ధతిని దెబ్బతీయడం ద్వారా, వేతనాలు పెరుగుతున్న ధరలకు అలాగే జీవన వ్యయానికి విరుద్ధంగా కనిష్ట స్థాయికి కుదించాలని చూస్తున్నారన్నారు. పని స్థలాల్లో భద్రతను, రక్షణను యాజమాన్యాల సెల్ఫ్ సర్టిఫికెట్లకు పరిమితం చేస్తున్నారని మండిపడ్డారు. కోట్లాదిమంది కార్మికులు నిర్మాణ రంగంలో పని చేస్తుంటే వారి సంక్షేమ బోర్డుకం నిధులను సమీకరించే సెస్సు వసూళ్లను తగ్గిస్తున్నారన్నారు. అత్యంత ప్రమాదకర పరిస్థితులలో పనిచేసే కార్మికులకు చట్టపరమైన రక్షణలను కేంద్రం తెస్తున్న నాలుగు లేబర్ కోడ్లు హరించి వేస్తాయన్నారు. ఆటో మోటార్ కార్మికులు, హమాలీ ఇతర అనేక రంగాల్లో పనిచేసే కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయడానికి కూడా ఈ లేబర్ కోడ్లు పట్టించుకోలేదన్నారు. అంగన్వాడి, ఆశా , మధ్యాహ్నం భోజన, సర్వ శిక్ష అభియాన్, కస్తూరిబా ఇతర స్కీం వర్కర్లలో బండ చాకిరి చేసే కార్మికుల హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని, ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలనే డిమాండ్ ఈ కోడ్లు ద్వారా అమలు కాని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలు కాబోతున్న నాలుగు లేబర్ కోడ్లును అడ్డుకోవడానికి కార్మిక వర్గం సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 23న ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే మహా ప్రదర్శన, సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈనెల 23న ఛలో విజయవాడ గోడ పత్రిక లను ఆవిష్కరించారు. ఐఎఫ్టీయు జిల్లా కోశాధికారి కుడుం విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షురాలు జి.భారతి, అంగన్వాడి కార్యదర్శి నాగరత్న, అధ్యక్షురాలు సుజాత, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.రాణి, అధ్యక్షురాలు లక్ష్మీ కళ, శాంతి, కవిత, చంద్రగిరి రేఖ, ఏపి ప్రగతిశీల హాకర్స్ యూనియన్ అధ్యక్షుడు దిలీప్, ఐఎఫ్టీయు నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కూటమిలో పైన పటారం..లోన లోటారం

విజయవాడ, మార్చి 14 (వార్తా వేదిక సూర్య)

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , బీజేపీ అగ్రనేతలు అత్యంత సమన్వయంతో, ఒకే మాట – ఒకే బాట అన్నట్లుగా ముందుకు సాగుతున్నారు. కానీ, క్షేత్రస్థాయి నియోజకవర్గాల్లో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. పాత కక్షలు, ఆధిపత్య పోరాటాలు కూటమి నేతల మధ్య చిచ్చు పెడుతున్నాయి. కదిరిలో బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి గృహనిర్బంధం ఘటన ఈ అంతర్గత విభేదాలకు ఒక నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది. రాజకీయేతర ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా ఒకరిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శించుకోవాలని చూడటం కూటమి భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకొనేలా చేస్తోంది.కదిరి తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో ఈ హైపర్ లోకల్ పోరు ముదురుతోంది. దాదాపుగా అన్ని నియోజకవర్గాల్లో తమకు కనీస గౌరవం దక్కడం లేదని ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే పార్టీ కాకుండా ఇతర పార్టీల నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. నిడదవోలు, తిరుపతి సహా చాలా చోట్ల ఇలాంటివి బహిరంగ వివాదాలకు కారణం అయ్యాయి. మెజార్టీ నియోజకవర్గాల్లో పార్టీల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. పాత ప్రత్యర్థులుగా ఉన్న నేతలు ఇప్పుడు ఒకే గొడుగు కిందకు వచ్చినా, మనసులు మాత్రం కలవలేదని ఈ సంఘటనలు నిరూపిస్తున్నాయి.నామినేటెడ్ పోస్టుల పంపిణీ విషయంలో కూడా కింది స్థాయి కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. జనసేన , బీజేపీ శ్రేణులు తమకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని భావిస్తుంటే, పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉండి పోరాడిన తమను కాదని కొత్తగా వచ్చిన వారికి ప్రాముఖ్యత ఇస్తున్నారని టీడీపీ క్యాడర్ ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ పవర్ షేరింగ్ చిక్కుముడిని విప్పకపోతే, అది రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ ఆధిపత్య పోరాటం ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు కూడా పాకుతున్నాయి. కదిరి రథోత్సవంలో విష్ణువర్ధన్ రెడ్డికి పర్మిషన్ లేదని టీడీపీ ఎమ్మెల్యే హుకుం జారీ చేయడం, బీజేపీ–టీడీపిల మధ్య ఉన్న దూరాన్ని పెంచింది.

ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వైసీపీ వంటి ప్రతిపక్షాలు దీన్ని అస్త్రంగా మార్చుకుని, కూటమిలో ఐక్యత లేదు అనే ప్రచారాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. ఇది కూటమి ప్రభుత్వం సాధిస్తున్న అభివృద్ధి ఫలాలను ప్రజలు గుర్తించకుండా చేస్తోంది. పై స్థాయిలో ఎంత ఐక్యత ఉన్నా, కింది స్థాయిలో కార్యకర్తలు, నాయకుల మధ్య సయోధ్య లేకపోతే అది సమస్యగా మారుతుంది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మాధవ్ వెంటనే జోక్యం చేసుకుని నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీలను పటిష్టం చేయకపోతే, ఈ ఆధిపత్య పోరాటం చిలికి చిలికి గాలివానలా మారి కూటమిని ఇబ్బందుల్లోకి నెట్టే ప్రమాదం ఉందన్న భావన వ్యక్తమవుతోంది.



## దశదీన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ మార్చ్ 14 (వార్త వేదిక సూర్య):

చింతపల్లి మండల పరిధి లోని పోలేపల్లి రాంనగర్ గ్రామా నికి చెందిన కొప్పు ల రాములు గౌడ్ తల్లి కోప్పుల యా దమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఈ కార్యక్రమంలో పడకంటి మల్లెష్,మోగుతాల దుర్గయ్య గౌడ్, రాజు నాయక్,మోతిరాం నాయక్, జైపాల్ నాయక్, జంగయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.ద

## అనిత ఎందుకో లాస్ట్...



విశాఖపట్టణం, మార్చి 14 (వార్తా వేదిక సూర్య)

ఏపీలోటీడీపీ కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉంది. ఒక ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ పాలన కొనసాగుతోంది. ప్రతి 15 రోజులకు మంత్రి మండలి సమావేశం. ప్రతి నెల రోజులకు ఒకసారి కలెక్టర్ల రివ్యూ కొనసాగుతూ వస్తోంది. అదే సమయంలో మంత్రులకు ర్యాంకింగ్, వారి పనితీరు మదింపు వంటి విషయంలో సీఎం చంద్రబాబు ముందు ఉంటున్నారు. వారికి ర్యాంకింగ్స్ ఇస్తున్నారు. తాజాగా కలెక్టర్ల రివ్యూలు మంత్రులకు ర్యాంకింగ్స్ ఇచ్చారు చంద్రబాబు. ఈ ర్యాంకింగ్స్ లో మంత్రి కింజరాపు అచ్చెనాయుడు తొలి స్థానంలో నిలిచారు. మంత్రి వంగలపూడి అనిత చివరి స్థానంలో ఉన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాలుగో స్థానంలో నిలిచారు. మంత్రుల శాఖలకు సంబంధించి ఫైళ్ళ క్లియరెన్స్ విషయంలో ఈ ర్యాంకింగ్స్ ఇచ్చారు సీఎం చంద్రబాబు. మంత్రుల శాఖల ప్రగతిలో ఈ ఫైల్ క్లియరెన్స్ కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే సీఎం చంద్రబాబు దీనిపైనే స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు. మంత్రుల పనితీరుపై మదింపు.. అమరావతిలో కలెక్టర్ల సమావేశం తొలి రోజున మంత్రుల పనితీరుపై హాట్ కామెంట్స్ చేశారు సీఎం చంద్రబాబు. ఆయా శాఖల్లో ఫైళ్ళ క్లియరెన్స్ ఎంత వేగంగా జరుగుతుందని అంశంపై మిత్రులందరికీ రేటింగ్స్ ప్రకటించారు. తొలి స్థానంలో కింజరాపు అచ్చెనాయుడు నిలిచారు. ఆ తరువాత స్థానాల్లో వరుసగా నిమ్మల రామానాయుడు, కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాలుగు స్థానంలో నిలిచారు. మంత్రి వంగలపూడి అనిత చివరి స్థానంలో నిలిచారు. మంత్రులు తమ ఫైళ్లను క్లియర్ చేసేందుకు ఎంత సమయం తీసుకుంటున్నారో చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు, తీసుకున్న నిర్ణయాలు వేగంగా పూర్తి అయ్యేలా త్వరగా ఫైళ్లను క్లియర్ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు సీఎం చంద్రబాబు. పాలనలో వేగం పెంచడం ద్వారా.. రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వెల్లడించారు.ప్రతి నెల రోజులకు ఒకసారి కలెక్టర్ల సమావేశం జరపడం ఆనవాయితీగా పెట్టుకున్నారు సీఎం చంద్రబాబుఅందులో భాగంగా నిన్ననే అమరావతిలో కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. ఈరోజు కూడా అది కొనసాగనుంది. కీలక అంశాలపై చర్చలు జరపనున్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. శాఖల ఆదాయంపై కూడా సమీక్షిస్తారు. రాష్ట్ర విద్యారంగం తో పాటు ఉపాధి అవకాశాలపై కూడా చర్చించనున్నారు ఈరోజు సమావేశంలో. కోర్టులో ఉన్న కేసులు, న్యాయశాఖ పరిధిలో ఉన్న అంశాల పైన అధికారులు సీఎంకు వివరాలు అందించనున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు సంబంధించి కీలక నిర్ణయం కూడా ఈరోజు తీసుకోనున్నారు. తొలిరోజు మంత్రులకు ర్యాంకింగ్స్ ఇవ్వగా.. ఈరోజు అధికారులకు ర్యాంకింగ్స్ ఇవ్వనున్నారు సీఎం చంద్రబాబు.

# జిల్లాలో గ్యాస్ కొరత అపోల సృష్టే

▶▶ ఆర్డీవో కృష్ణారెడ్డి



మోత్కూరు, మార్చి 14 (వార్త వేదిక సూర్య ): యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎక్కడ గ్యాస్ కొరత లేదని ఇది కేవలం అపోల సృష్టి మాత్రమే యాదాద్రి భువనగిరి ఆర్డీవో ఎం. కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మోత్కూరు తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డొమెస్టిక్ సిలిండర్ల కోసం ప్రజలు ఏలాంటి ఆందోళన ,అనుమానాలు చెందవద్దన్నారు. మున్సిపాలిటీలో సిలిండర్ల కోసం బుక్ చేసే వినియోదారులకు మళ్ళీ తిరిగి 25 రోజుల వరకు గ్రామీణ ప్రాంతాలలో 45 రోజుల వరకు తిరిగి చేసుకోవడానికి వీలు లేదని తెలిపారు. సిలిండర్ల కోసం లైన్ లో క్యూ అవసరం లేదని, గోదాం, గ్యాస్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, బుక్ చేసిన ప్రతి ఒక్కరికి సిలిం డర్ వారి ఇంటి వద్దకే వస్తుందన్నారు. గృహ, హాస్టల్, అంగన్వాడి ప్రభుత్వ కార్యాల యం లో గ్యా స్ కొరత ఎక్కడా లేదని , గ్యాస్ పై ప్రతిరోజు సాయంత్రం రివ్యూ చేస్తున్నామన్నారు. డొమెస్టిక్ సిలిండర్లను హోటళ్లలో ఎక్కడ కనిపించిన ఎన్ ఫోర్ మెంట్ విజిలెన్స్ ,రెవిన్యూ, పోలీసులు తనిఖీలు నిర్వహించి వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. మోత్కూరు భారత్ గ్యాస్ ఏజెన్సీలో శుక్రవారం 686 మంది బుక్ చేసుకు ంటే వారందరికీ సిలిండర్ అందజేశారని స్పష్టం చేశారు. కొంత మంది సిలిండర్లను బుక్ చేయని వారు కూడా క్యూలైన్ లో నిలబడి తమకు సిలి ండర్ అందలేదని అంటున్నారని ఇది కేవలం అపోలో మాత్రమేనని పేర్కొన్నారు. గ్యాస్ సిలింద ధర ఎంత ఉంటే డబ్బులు అంతే చెల్లించాలని, అదనంగా డబ్బులు వసూలు చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. జిల్లాలో 20 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయని, బి.పి.సి.ఎల్ 4 హెచ్.పి. సి. ఎల్.3 ఐ.ఓ సి.ఎల్ 13 ఉన్నాయన్నారు. ఈ ఏజెన్సీ పరిధిలో ఎక్కడ గ్యాస్ కొరత లేదన్నారు. సిలిండర్లు బుక్ చేయని వాళ్ళు గోదాం, గ్యాస్ కార్యాలయం వైపు రావద్దన్నారు. గ్యాస్ కోసం బుక్ చేసిన సంఖ్య వాట్సప్ గ్రూపులలో పెట్టాలని, తద్వారా వారికి గ్యాస్ అందుతుందని ప్రజలందరికీ తెలుస్తుందని ఈ విషయాన్ని విస్తృత ప్రచారం చేయాలని సివిల్ సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ యాదగిరిని ఆర్డీవో ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆర్డీవో అకస్మిక తనిఖీ



మోత్కూరు, మార్చి 14 (వార్త వేదిక సూర్య ): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్డీవో కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓను ఆదేశించారు. విద్యార్థులకు ఏలాంటి అంతరాయం కలిగించకుండా అన్ని విధాలుగా అన్ని వసతులు కల్పించారా ఎంఈఓను అడగగా అన్ని రకాలుగా కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన టి సత్యనారాయణ, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు చేయించుకోవాలి



మోత్కూరు, మార్చి 14 (వార్త వేదిక సూర్య ): గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేయించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, సోమ నర్సయ్య లు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితం మెగా వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి మనోహర్, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం వైస్ చైర్మెన్ వెంకన్న మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్ లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని కోరారు. అనంతరం అక్కడికి వచ్చిన వైద్యులందరికీ వెంకన్న ఆధ్వర్యంలో ఆత్మీయ శాలువాతో సన్మానం చేశారు. ఏ శిబిరంలో గైనకాలజిస్ట్ (స్త్రీల వైద్య నిపుణులు ) డాక్టర్ శ్రావ్య అస్తమాల (కంటి వైద్యులు) డాక్టర్ నబిత సాధ్య పెడి మ్యాట్రిన్ డాక్టర్ అక్షిత లు 165 మందికి వైద్య చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి సుమన్ కళ్యాణ్, పి హెచ్ సి. వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్, సి. హెచ్.ఓ లైన్ దేవకి, సబిత, , ఎం ఎల్ హెచ్ ఓ , ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా



మోత్కూరు, మార్చి 14 (వార్త వేదిక సూర్య): వార్డులలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారాన్ని కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 10, 12 వార్డులలో ప్రజా పాలన ప్రగతికి ప్రణాళిక లో భాగంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, కౌన్సిలర్లు నల్ల మధు మెంట, రమణ, కురుమిళ్ళ ప్రమీల, మొగుల అనురాధ, కారు పోతుల వెంకన్న , మెష్మా, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## గుట్టలో వీరేందర్ జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి, మార్చి 14 వార్త వేధిక సూర్య : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి భక్తుడు వీరేందర్ 54వ పుట్టినరోజు వేడుకలు యాదగిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలను వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద కేక్ కట్ చేసి అభిమానులు స్థానికులకు పంపిణీ చేశారు అనంతరం పెద్ద ఎత్తున స్థానికులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వడ్లోజీ వెంకటేష్ మాట్లాడుతూ వీరేందర్ గారి 54వ పుట్టినరోజులు యాదగిరిగుట్టలో నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు ఆయనకు నరసింహస్వామి, మరియు సాయిబాబా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిమ్మయ్య, శ్రీకాంత్ రెడ్డి, రాము, సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు ...

## ముస్లిం మహిళలకు దుస్తులు ఎమ్మెల్యే అందజేత



మోత్కూరు, మార్చి 14 (వార్త వేదిక సూర్య): ముస్లిం మహిళలకు మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ నభి అందించిన నూతన దుస్తులను తుంగతుర్తి శాసనసభ్యులు మం దుల సామేల్ అందించారు. శనివారం నబి ఇంటివద్ద రంజాన్ ను పురస్కరి ంచుకొని ఇఫ్తార్ విందు, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు పాటించే ఉపవాస దీక్ష అతి పవిత్రమైనదని అన్నారు. శాంతి ప్రేమ దయ గుణాలను కలిగి ఇతరులతో సఖ్యంగా ఉండడం మెచ్చుకోదగ్గ విషయమన్నారు. నిరుపేదల ముస్లింలకు దుస్తువులు అందించిన అబ్దుల్ నబీ ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, వైస్ చైర్మన్ పర్లేర్ల వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి బారాస జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

## నర్సరీలో ప్రైమరీ బెడ్ లో ఏర్పాటు చేయాలి

- ఎంపీడీవో



మోత్కూరు, మార్చి 14 (వార్తా వేదిక సూర్య) : మండలంలోని అనాజీపురం, పొడిచేడు గ్రామ పంచాయతీలోని నర్సరీలను శనివారం ఎంపీడీవో బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో ప్రైమరీ బెడ్ ల ఏర్పాటు సరిగ్గా లేదని వెంటనే సరి చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. నర్సరీ బెడ్ ల మధ్య కొంత కలుపు మొక్కలు ఉన్నాయని వాటిని వెంటనే తీసివేయాలన్నారు. అనాజిపురం నర్సరీలోని మొక్కలకు షెడ్ ఏర్పాటు చేయలేదని వెంటనే ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనాజిపురం, పొడిచేడు పంచాయతీ కార్యదర్శులు శోభన్, రమేష్, అనాజిపురం సర్పంచ్ బీసు వెంకటయ్య గౌడ్, ఏపీఓ కరుణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరస్వామి, క్షేత్ర సహాయకురాలు అంజలి తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా విద్యాశాఖధికారి సత్యనారాయణ



మోత్కూరు, మార్చి 14 (వార్తా వేదిక సూర్య): పదవ తరగతి పరీక్షలను విద్యార్థులకు ఏలాంటి అంతరాయం కలిగించకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖధికారి కే సత్యనారాయణ ఎంఈఓ ను ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తెలుగు పరీక్షలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం 12గంటల వచ్చి ఆయన పరీక్ష పూర్తయ్యేంత వరకు అక్కడే ఉండి పర్యవేక్షించారు. విద్యార్థులకు మౌళిక సదుపాయాలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఈఓ టి సత్యనారాయణ ఉన్నారు.మొదటి పరీక్ష విద్యార్థులు తమ నెంబర్ ఎక్కడ ఉందో చూసుకోవడానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉదయం 9గంటలకే గుంపు గుంపులుగా వచ్చారు.వారి నెంబర్లను చూసుకొని వారి వారి గదులలోకి వెళ్ళారు.

## 28న జాతీయ లోక్ అదాలత్



రామన్నపేట:మార్చి 14, (వార్తా వేదిక సూర్య): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ గౌరవ అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు వారి సూచనల మేరకు రామన్నపేట లోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్ లో మార్చి 28 శనివారం రోజున నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా సమన్వయ సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సమావేశంలో 28న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు,వివిధ శాఖల మధ్య సమన్వయం, పెండింగ్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించే విధానాలపై విస్తృతంగా చర్చించారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ కేసులను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని న్యాయమూర్తులు సూచించారు.ఈ లోక్ అదాలత్ లో అత్యధిక కేసుల పరిష్కారానికి న్యాయవాదులు,పోలీసు యంత్రాంగం పూర్తి సహకారం అందచేయాలని,పోలీసు వారు ముందస్తుగా లోక్ అదాలత్ నోటీసులను రాజీకి ఆమోద యోగ్యమయ్యే కేసులలోని కక్షిదారులకు అందచేయాలని, రామన్నపేట కోర్టు పరిధిలోని ప్రతీ మారుమూల గ్రామములోని ప్రజలకు ఈ లోక్ అదాలత్ నిర్వహణ సమాచారం అంద చేసే టట్లుగా విస్తృత ప్రచారం చేయాలని తెలిపి,కోర్టు ప్రాంగణములో ప్రతీ రోజు ప్రి సిట్టింగ్స్ జాతీయ లోక్ అదాలత్ వరకు నిర్వహించబడుతాయని,ఈ అవకాశం కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా తగిన ప్రచారం చేయాలని పోలీసువారికి సూచనలు అందచేసారు.ఈ సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ గౌరవ కార్యదర్శి వి. మాధవి లత, మండల న్యాయ సేవా సమితి, రామన్నపేట గౌరవ చైర్‌పర్సన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష,రెండవ తరగతి మేజిస్ట్రేట్ కోర్టు రామన్నపేట న్యాయమూర్తి డి. సత్తయ్య పాల్గొన్నారు.

అదేవిధంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏపిపి నిజా ముద్దీన్,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎస్. శ్రవణ్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ఏ. మజీద్,బార్ సభ్యులు, అలాగే ప్యానల్ అద్వకేట్లు ఎం. వెంకట్ రెడ్డి,బి. దేవిడ్,పోలీస్ విభాగం నుంచి స్థానిక సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, మోత్కూర్ సిఐ సి. వెంకటేశ్వర్లు, వలిగొండ ఎస్సై వి. యుగేందర్, అడ్డగూడూరు ఎస్సై కె. వెంకట్ రెడ్డి, రామన్నపేట ఏఎస్ఐ సురేందర్, రామన్నపేట ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెంట వేస్తున్న చెత్తను తొలగించాలి

- సిపిఎం డిమాండ్



వలిగొండ: మార్చి 14 (వార్తా వేదిక సూర్య): దాసిరెడ్డిగూడెం రోడ్డు వెంట వలిగొండ ఒకటో వార్డు గణేష్ నగర్ చివర్లో వేస్తున్న చెత్తను వెంటనే తొలగించాలని చెత్తను వేయకుండా నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం దాసిరెడ్డిగూడెం రోడ్డులో వేస్తున్న చెత్త వల్ల డంపింగ్ యార్డ్ గా మారిన ప్రాంతాన్ని పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడుతూ వలిగొండ ఒకటో వార్డు చివర్లో గణేష్ నగర్ కాలనీ నుండి దాసిరెడ్డిగూడెం వెళ్లే మెయిన్ రోడ్డు వెంట చెత్తను వేయడం వల్ల కోతులు కుక్కలు ఆ ప్రాంతంలో సంచరిస్తూ అటువైపు దాసిరెడ్డి గూడెం,రేపాక, కంచనపల్లి కి వెళ్లే ప్రయాణికులను ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని మరోవైపు దుర్గంధమైన వాసన తో వారు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చెత్తను తొలగించి చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు సిపిఎం దాసిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కొమ్ము స్వామి పాలోజు శంకరాచారి, దాసి రెడ్డి గూడెం గ్రామస్తులు అప్పిడి వెంకట్ రెడ్డి, అనిల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన బీర్ల ఐలయ్య

▶▶ గ్రామంలో మహిళా సంఘ భవనం మరియు రెండు సిసి రోడ్లు శంకుస్థాపన

▶▶ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే





మోటకొండూర్, మార్చి 14 /వార్త వేదిక సూర్య : మోటకొండూరు మండలం లో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పలు గ్రామాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. దానిలో భాగంగా కాటేపల్లి గ్రామంలో రెండు సిసి రోడ్లు, మహిళా సంఘ భవనం, యాదవ సంఘం భవనం లకు శంకుస్థాపన చేయడం జరిగింది. తదుపరి జిల్లా మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి రహీం నూతన ఇందిరమ్మ గృహంను ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కాటేపల్లి గ్రామ సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదర్ గౌడ్ , ఉపసర్పంచ్ వల్లాల పుష్పలత వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పడమటి రామ్ రెడ్డి ఉపాధ్యక్షులు ఎమ్మె కోటేష్, అనంతుల సతీష్, మండల మహిళా నాయకురాలు పచ్చిమట్ల మాధవి, వార్డు మెంబర్లు గంధ మల్ల నరసింహ, మధు, పల్లపు నరేందర్, గంధ మల్ల స్వరూప, జువ్వగారి మణమ్మ, మంత్రి జయమ్మ, మరియు కాంగ్రెస్ నాయకులు పశ్చిమట్ల మధు, మనోజ్, రాజు, మహేష్ వల్లాల భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి



మోత్కూరు, మార్చి 14 (వార్తా వేదిక సూర్య ): ఈనెల 16 నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టే బడ్జెట్ లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు హైదరాబాద్ లో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కు ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు, రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు సకాలంలో రాక పోవడంతో రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఫీజు రీయంబర్స్ మెంట్ 9300 కోట్లు బకాయి ఉందని, విద్యా రంగానికి నిధులు లేకపోవడంతోనే విద్యార్థుల ప రిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. ఇప్ప టికైనా రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి అధిక నిధు లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సామేల్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి అసెంబ్లీలో చర్చిస్తానని భరోసా ఇచ్చినట్లు శాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి నవీన్, క్రాంతి కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 288
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
ఆదివారం,
మార్చి 14, 2026

## రోడ్డు పనులు ప్రారంభం



**యాదాద్రి భువనగిరి, మార్చి 14 (వార్త వేదిక సూర్య ) :** భువనగిరి మున్సిపల్ పరిది లోని 25 వార్డ్ లో గెలిచిన నెల రోజు ల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాను సారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు సిమెంట్ కాంక్రీట్ రోడ్ పనులు 23లక్షల రూపాయల తో ము న్సిపల్ చైర్మన్ తంగలపల్లి శ్రీవాణి రవి కుమార్ వార్డ్ కౌన్సిలర్ బెండ. స్వరూప లాల్ రాజ్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, మార్చి 14 (వార్త వేదిక సూర్య ) :** పట్టణ బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ బాబా మాతృమూర్తి మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూ లమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



**యాదగిరిగుట్ట మార్చి 14 ( వార్త వేదిక సూర్య ) :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వయంభు నరసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ముఖ మంటపంలో ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఉప ప్రధాన అర్చకులు మాధవాచార్యుల ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనం చేసి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ తదితరులు ఉన్నారు.

# గోదావరి జలాలకు ప్రభుత్వ విప్ అయిలయ్య ప్రత్యేక పూజలు



**యాదగిరిగుట్ట మార్చి 14 (వార్త వేదిక సూర్య ) :** యాదగిరిగుట్ట పట్టణంలోని తోపుగాని చెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పోస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ప్రతి చెరువు నిండేలా చేసి ప్రజలకు, రైతులకు నీరు అందించడం తమ లక్ష్యమని తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలోని తోపుగాని చెరువు నిండడంతో పరిసర ప్రాంతాల చెరువులు కూడా నింపేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. యాదగిరిగుట్ట నుండి వంగపల్లి, రామాజీపేట, తాళ్లగూడెం తదితరంగా 15కు పైగా గ్రామాలకు చెరువులు నింపి నీరు అందే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. చెరువులు నిండడంతో రైతులకు సాగునీరు అందడంతో పాటు, భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందిం చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆలేరు నియోజ కవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మన కృషి అగ్రిడ్రోన్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

:యాదగిరిగుట్ట పట్టణంలో పాత గుట్ట రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "మన కృషి అగ్రి డ్రోన్ సెంటర్" ను ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి అగ్రి డ్రోన్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టడం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని తెలిపారు. అగ్రి డ్రోన్‌ల ద్వారా పంటలపై మందులు పిచికారీ చేయడం, ఎరువులు వేయడం, పంటల పరిస్థితిని పరిశీలించడం వంటి పను లు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో చేయ గలమని అన్నారు. దీని వల్ల రైతుల శ్రమ తగ్గడంతో పాటు దిగుబడులు పెరగడానికి కూడా సహాయ పడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆధునికరించడానికి యువత ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు.



రైతులకు కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం గ్రామీణ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు.



# పుట్టెడు దుఃఖంలో పది పరీక్షకు హాజరై

**మోత్కూరు, మార్చి 14 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కూరెళ్ళ ఎల్లయ్య గుండాల మండలం వస్తా కొండూర్ గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక కోన్నత పాఠశా లలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. శుక్రవారం రాత్రి ఎల్లయ్య గుండెపోటుతో ఆకాల మృతి చెందా రు. ఎల్లయ్య కుమారుడు హర్షవర్ధన్ స్థానిక సేయిం ట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువు తు న్నారు. తండ్రి ఆకాల మృతి చెందడంతో పుట్టేడు దుః ఖాన్ని దిగమింగుతూ శనివారం నుంచి జరు గు తున్న పదవ తరగతి పబ్లిక్ తెలుగు పరీక్షకు హా జర య్యారు. తన తండ్రి ఆకాల మృతదేహం ఇంటి వ ద్ద మృత దేహం ఉన్నప్పటికీ తాను పరీక్షలకు త ప్పని సరి గా హాజరు కావడం తన హృదయం ఎంతో కలిసి వేస్తు ఒదని, ఇటువంటి పరిస్థితులు మరొకరికి రాకూ డదని హర్షవర్ధన్ పేర్కొన్నారు.



## పరీక్షకు వెళుతున్న విద్యార్థిని ఢీకొట్టిన ఆటో

**వలిగొండ మార్చి 14 (వార్తా వేదిక సూర్య) :** వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన వనగంటి శివరాం తండ్రి జహంగీర్ పదవ తరగతి చదువుతున్నాడు. శని వారం వలిగొండ మండల కేంద్రంలో పరీక్ష సెంటర్ కి వెళుతుండగా రెడ్ల రేపాక గ్రామం వద్ద ఆటో ఢీ కొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో 108 వలిగొండ అంబులెన్సు లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



## సూర్యనారాయణకు ఉత్తమ ఉగాది అవార్డు

**చౌటుప్పల్, మార్చి 14 (వార్తా వేదిక సూర్య ):** మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన వర్కాల సూర్య నారాయణ గారికి సికింద్రాబాద్ లోని హరిహర కళభవన్ లో సర్ సివి రామన్ రుద్రాక్ష వైభ వం అధ్యాత్మిక పీఠం వారు నిర్వహించిన 38 వ వార్షికోత్సవ సందర్భంగా సూర్యనారాయణ కు ఉత్తమ ఉగాది అవార్డు అందజేయడం జరిగింది. వీరు చేనేత వస్త్రాలను ప్రపంచ వ్యా ప్తంగా విస్తరణ, ధర్మవరం,గద్వాల్, వెంకటగిరి మరియు పోచంపల్లి లాంటి పట్టణాలను చేనేత వస్త్రాలకు నిలయంగా మార్చుటకు విశేషంగా కృషి చేయడం జరిగింది. అంతే కాకుండా సామాజిక సేవలు చేనేత కుటుంబాల పిల్లలకు నోట్ పుస్తకాలు, స్కూల్ ఫీజులు, స్కాలర్ షిప్ లు, పాఠశాల నిర్మాణానికి 800 గజాల స్థలం విరాళంగా ఇవ్వడం జరిగింది .సూర్యనారాయణ శ్రీశైలం, తిరుపతి, భద్రాచలం, యాదగిరి గుట్ట, బాసర, అయోధ్య, వారణాసి పద్మశాలి అన్నదానం సత్రాలకు కన్వీనర్ గా వ్యవరి స్తున్నా రు.సూర్య నారాయణ సేవలను గుర్తించి సర్ సీవీ రామన్ అకాడమి వారు ఉత్తమ ఉగాది అవార్డు ను అందజేశారు. అవార్డు అందుకున్న సూర్యనారాయణ ను పలువురు చేనేత నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సూర్యనారాయణ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి అవార్డు అందజేసిన సర్ సీవీ రామన్ అకాడమికి ధన్యవాదాలు తెలియజేస్తూ, అందరి సహకారం తో ఇక ముందు పద్మశాలి కుటుంబాలకు మరియు సామజిక దృక్పథం తో కూడిన సేవలు కొనసాగిస్తానని అన్నారు.






## సిసి రోడ్లకు బీర్ల ఐలయ్య శంకుస్థాపన

**యాదగిరిగుట్ట మార్చి 14 (వార్త వేదిక సూర్య) :** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లోని 10 వ వార్డు యాదవ్ నగర్ లో నూతన సీసీ రోడ్డును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు...యాదగిరిగుట్ట అభివృద్ధి కి అనేక పనులు చేపడుతున్నామన్నారు...మున్సిపాలిటీ లోని ప్రతి వార్డును పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామన్నారు... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు....కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్,మున్సిపల్ కమిషనర్,కౌన్సిల్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు..



# అక్షరలో అంగరంగ వైభవంగా ప్రతిభ వారోత్సవం

**దంతాలపల్లి మార్చి 14(వార్త వేదిక సూర్య):** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని స్థానిక అక్షర హైస్కూల్లో ప్రతిభ వారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాలలో చదువు తున్న ప్రతి విద్యార్థిని విద్యార్థి సుమారుగా 600 ఆక్టివిటీలతో తల్లిదండ్రులను అతిధులను అబ్బురపరిచారు. విద్యార్థులు చేసిన లైవ్ కార్యకలాపాలు అందరినీ ఎంతగానో ఆకట్టు కున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ సింగారపు యాక య్య మట్లాడుతు ప్రతి విద్యార్థి మారుతున్నా కా లానికి అనుగు ణముగ చదువు లో రాణిశీచాలని అంధుకు తగ్గట్టుగా ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ప్రోత్సహాశీ ఇవ్వాలనీ తల్లిదం డ్రులకు సూచన చేయడము జరిగింది. ఈ నెలలో ప్రారం భించిన రోబోటిక్స్ క్లాసెస్ తీసుకుంటున్న హైదరాబాద్ చెంది న వారు పాఠశాలకు రోబో తో వచ్చి రోబో విన్యాసాలను అందరికీ వేదికపై చూపెట్టడమే కాకుండా వచ్చే విద్యా సంవత్సరంలో ఈ సమయం వరకు మన పాఠశాల విద్యార్థులే రోబో ను తయారు చేసే విధంగా ట్రైనింగ్ చేస్తామని అందరికీ తెలుపనైనది.. సమావేశ అనంతరము పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమైనది. భరతనాట్యం, నాటికలు, డాన్సులలో విద్యార్థులు వారి యొక్క ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమా లో దంతాలపల్లి మండల విద్యాశాఖ అధికారిని శ్రీదేవి ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ , దంతాలపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. రాజు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తిరునగారి శ్రీధర్ , పాఠశాల కోఆర్డినేటర్ సింగారపు భవాని, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సుకన్య సంధ్య పద్మ శిరీష మంజుల అనూష మానస నవ్య,రాణి, ఫర్జానా, రాధిక, సైదమ్మ, నిర్మల, నీరజ, స్వరూప,అరుణ, అశోక్ రెడ్డి, మురళి,అశోక్ గౌడ్ , మహేష్,కరుణాకర్ ,అనిల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.












Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**